


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 205 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 5, ఏప్రిల్, 2025 పేజీలు : 12 వెల : 2/-


## విశాఖలో అమెరికా యుద్ధనౌకల సందడి



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖపట్నం తీరంలో జరుగుతున్న టైగర్ ట్రయంఫ్-2025 లో పాల్గొనడానికి అమెరికా యుద్ధ నౌకలు 'యుఎస్ఎస్ కామ్‌స్టాక్', 'యుఎస్ఎస్ రాల్ఫ్ జాన్సన్' విశాఖ చేరుకున్నాయి. 3 వేల మంది సైనిక సిబ్బంది భారత నేవీతో కలసి అనేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. విశాఖపట్నంలో అమెరికా యుద్ధ నౌకలు సందడి చేస్తున్నాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి తూర్పు తీరంలో జరుగుతున్న టైగర్ ట్రయంఫ్-2025లో పాల్గొనడానికి అమెరికా నుంచి రెండు యుద్ధ నౌకలు (యుఎస్ఎస్ కామ్‌స్టాక్, యుఎస్ఎస్ రాల్ఫ్ జాన్సన్) ఇక్కడికి వచ్చాయి. వాటితో పాటు వచ్చిన సుమారు 3 వేల మంది నేవీ, సైనిక సిబ్బంది ఇక్కడి తూర్పు నౌకాదళంతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఉదయం వాలీబాల్, త్రోబాల్, యోగాసనాలు

మిగతా 2

## మోదీ-యూనస్ భేటీ




- బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రతకు భరోసా ఇవ్వాలి
- ప్రజాస్వామ్య, సుస్థిర, సమ్మిళిత, శాంతియుత
- బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఉంటుంది
- అక్రమ చొరబాట్లను అడ్డుకోవాలి: ప్రధాని మోదీ
- షేక్ హసీనా అప్పగింతపై చర్చించిన యూనస్
- 'బిమ్‌స్టెక్'ను బలోపేతం చేద్దాం

బ్యాంకాక్ : బిమ్‌స్టెక్ దేశాల చెల్లింపు వ్యవస్థలతో భారత యూపీఐని అనుసంధానించాలని ప్రధాని మోదీప్రతిపాదించారు. దీనిద్వారా సభ్య దేశాల మధ్య పర్యాటకాభివృద్ధితో పాటు వాణిజ్యం, పరిశ్రామిక రంగాలకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. బ్యాంకాక్‌లో శుక్రవారం నిర్వహించిన 6వ బిమ్‌స్టెక్ సదస్సులో

మిగతా 2


## పలు దేశాల్లో కంపిస్తోన్న భూమాత

### క్షణ క్షణం.. భయం భయం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో భూకంపాలు నమోదవుతున్నాయి. నిన్నటి నుంచి మొదలైన భూకంపనాలు జరుగుతున్నాయి. జపాన్ లో గత 24

మిగతా 2



### ప్రతి నియోజకవర్గానికీ

## మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

- పీపీపీ పద్ధతిలో నిర్మాణానికి చర్యలు
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి
- అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి
- కొత్తగా 13 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లు
- ఆరోగ్య శాఖపై సమీక్షలో చంద్రబాబ

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ 100 నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. మొత్తం 175 నియోజకవర్గాలకు గాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయన్నారు. మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని

మిగతా 2



### ఈ మేనమామ

## మోసగాడు

- మేనల్లుడు, మేనకోడలి ఆస్తులు కాజేసే యత్నం
- ఆస్తుల్లో ఎవరికి ఏవి అనేది తేల్చిన ఎంవోయూ
- దానిపై నాడు సంతకం చేసి.. ఇప్పుడు వెనక్కి..
- ఇచ్చిన షేర్లు కూడా తిరిగి ఇమ్మంటున్నాడు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేతపత్రం ఇవ్వాలి
- పీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ సీఎం, తన సోదరుడు వైఎస్ జగన్‌ను తిట్టడం కోసమే తాను రాజకీయాల్లో కొనసాగడంలేదని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. "రాష్ట్ర ప్రయోజనాల కోసమే నేను రాజకీయాల్లో ఉన్నాను. కానీ, దీనికి భిన్నంగా నా విషయంలో కవరేజీ ఇస్తున్నారు. ఇది బాధాకరం." అని ఆమె తెలిపారు. ఆస్తుల పంపకాల విషయంలో స్వయంగా ఎంవోయూపై జగన్ సంతకం చేశారని, ఆస్తుల్లో ఎవరికి ఏవి చెందాలనేది స్పష్టంగా అందులో పేర్కొన్నారని షర్మిల వివరించారు. కానీ, వాటిని ఇంతవరకూ ఇవ్వలేదని తెలిపారు. "గిఫ్ట్‌ను ఆయన విజయమ్మకు

మిగతా 2

### బీఆర్ఎస్ నేతలతో

## కేసీఆర్ సమావేశం



**సిద్దిపేట:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్ సంగారెడ్డి సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్ రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి

మిగతా 2

## వక్ఫ్ బిల్లుపై వైసీపీ వంచన

- రాజ్యసభలో మద్దతివ్వడం జగన్ నీచ రాజకీయాలకు నిదర్శనం
- తల్లీచెల్లినే మోసం చేశారు.. ముస్లింలను మోసగించడం ఓ లెక్కా
- టీడీపీ నేతలు నాగుల్ మీరా, ఆనంద్‌బాబు ధ్వజం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వక్ఫ్ బిల్లుపై వైసీపీ మోసపూరితంగా వ్యవహరించిందని టీడీపీ మండిపడింది. లోక్‌సభలో వ్యతిరేకించి.. రాజ్యసభలో మద్దతు పలకడం జగన్ నీచ రాజకీయాలకు అద్దం పడుతోందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, మాజీ మంత్రి నక్కా

మిగతా 2

## స్టీల్‌ప్లాంటుకు రూ.2,400 కోట్లు

### ఆర్థిక సాయానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు



విశాఖపట్నం, **విశ్వంవాయిస్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు చేయూత అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. సుమారు రూ.2,400 కోట్ల వరకు సాయం చేయాలని యోచిస్తోంది. దీనిపై తాజాగా జరిగిన రాష్ట్ర కేబినెట్ భేటీలో చర్చించింది. ఆర్థిక సమస్యల కారణంగా స్టీల్ ప్లాంటు విద్యుత్ బిల్లులు చెల్లించలేక పోతోంది. కర్మాగారానికి సొంతగా విద్యుత్ తయారు చేసుకునేందుకు క్యాప్టివ్

మిగతా 2

## నగర మురికివాడల్లో స్మార్ట్‌గా చేరుతున్న చెత్త



5

## మహిళ మిస్సింగ్ కేసును చేదించి, పట్టుకున్న జిల్లా పోలీసులు



### త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం ఉదయం గంటలకు జయ కిడ్నీ కేర్, గోకవరం బస్టాండ్, రాజమహేంద్రవరం వద్దనుండి కొప్పిశెట్టి సంధ్యారాణి, భర్త లోవరాజు, వయస్సు 27 సంవత్సరాలు, ఇందుకూరుపేట గ్రామం, దేవి పట్నం మండలం అను ఆమె డెలివరీ నిమిత్తం హాస్పటల్ కు వచ్చి అక్కడ నుండి కనిపించకుండా వెళ్లిపోయినట్లు, ఆమె భర్త కొప్పిశెట్టి లోవరాజు ఫిర్యాదు ఇవ్వగా, రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసుగా నమోదు చేయడం జరిగింది. కేసు వివరములు సమాచారం అందిన వెంటనే రాజమహేంద్రవరం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ వి.అప్పారావు ఆధ్వర్యంలో షేక్ సుభాని, త్రీటౌన్ సిబ్బంది రెండు టీములుగా ఏర్పడి రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సదరు మిస్సింగ్ అయిన ఆమె గురించి

మిగతా 2

## విశాఖలో అమెరికా యుద్ధనౌకల సందడి

వంటివి చేస్తూ.. సాయంత్రం వేళ నగరంలో పర్యటిస్తున్నారు. ఇక్కడి ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లను గమనిస్తున్నారు. వివిధ రకాల ఆహారాన్ని ఆస్వాదిస్తున్నారు. మహిళా సెయిలర్లు షాపింగ్ మాల్స్‌ను సందర్శించి గోరింటాకుతో రకరకాల డిజైన్లు వేయించుకొంటున్నారు. యుఎస్ఎస్ కామ్‌స్టాక్ కమాండింగ్ ఆఫీసర్ బైరన్ స్టాక్స్ మాట్లాడుతూ.. ఇక్కడి వాతావరణం, కాలమాన పరిస్థితులు కొత్తగా ఉన్నాయని అన్నారు. ఇక్కడ ఉండే ఈ 12 రోజులు ఎంతో అద్భుతంగా ఉంటాయని, కొత్త నైపుణ్యాలను నేర్చుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.

అబ్బుర పరుస్తున్న 'కామ్‌స్టాక్'

టైగర్ ట్రయంఫ్-2025 కోసం విశాఖపట్నం వచ్చిన అమెరికా యుద్ధనౌక 'కామ్‌స్టాక్' అత్యాధునిక ఆయుధాలతో సందర్శకులను అబ్బుర పరుస్తోంది. ఇది విడ్‌బే ఐల్యాండ్ తరగతికి చెందిన డాక్ ల్యాండింగ్ యుద్ధనౌక. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో రక్షణ కార్యకలాపాలకు దీన్ని వినియోగిస్తున్నారు. అమెరికాలోని శాన్‌డియోగో నేవల్ బేస్ దీని స్థావరం. ఈ నౌక పొడవు 186 మీటర్లు. బీమ్ 26 మీటర్లు. డ్రాఫ్ట్ 6.4 మీటర్లు. బరువు 16,190 టన్నులు. గంటకు 20 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఈ నౌకలో ఆయుధాలు, సరకులు, సెయిలర్లను సరఫరా చేయడానికి నాలుగు ల్యాండింగ్ క్రాఫ్ట్ ఎయిర్ కుషన్లు (హోవర్ క్రాఫ్ట్‌లు), మరో రెండు ల్యాండింగ్ క్రాఫ్ట్ యుటిలిటీలు ఉన్నాయి. ఇవి కాకుండా ఎనిమిది చక్రాలు, 11 మంది సిబ్బందితో పనిచేసే ఇన్‌ఫాంట్రీ కంబాట్ వెహికల్స్ (ఐసీయూ), అత్యాధునిక ఆయుధాలైన ఎంకే 38 క్యానన్స్, ఫలాంక్స్ సీఐడబ్ల్యూఎస్ మౌంట్స్, ఎం2హెచ్‌బీ మెషిన్ గన్లు ఉన్నాయి.

## మోదీ-యూనస్ భేటీ

ఆయన ప్రసంగించారు. ప్రపంచ శ్రేయస్సును మరింత మెరుగుపరచడానికి ఈ ఫోరం ఒక ముఖ్యమైన వేదికగా మోదీ అభివర్ణించారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం అత్యవసరమని, దీనికోసం 21 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ప్రతిపాదిస్తున్నానని అన్నారు. దీనిలో భాగంగా బిమ్‌స్టెక్ దేశాలకు చెందిన 300మంది యువతకు భారత్‌లో ఏటా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఐటీ రంగ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకొని ఈ వేదికను సాంకేతికంగా బలోపేతం చేద్దామని మోదీ పిలుపునిచ్చారు. సభ్య దేశాల మధ్య వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి బిమ్‌స్టెక్ చాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటు చేయాలని, వార్షిక వ్యాపార సదస్సులు నిర్వహించడంతో పాటు స్థానిక కరెన్సీలో వాణిజ్యాన్ని ప్రోత్సహించాలని సూచించారు. విపత్తు నిర్వహణ, సహాయ, పునరావాసంలో సహకారం దిశగా బిమ్‌స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజార్టర్ మేనేజ్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బిమ్‌స్టెక్ పరిధిని, సామర్థ్యాలను విస్తరించాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. సభ్య దేశాలకు మానవ వనరుల శిక్షణ, నానో ఉపగ్రహాల తయారీ, ప్రయోగాలు, రిమోట్ సెన్సింగ్ డేటా వినియోగం కోసం గ్రౌండ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఫారెస్ట్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, నలంద యూనివర్సిటీల్లో బిమ్‌స్టెక్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని, సభ్యదేశాలకు చెందిన దౌత్యవేత్తలకు ఏటా శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. యువత భాగస్వామ్యం కోసం ఈ ఏడాది బిమ్‌స్టెక్ యంగ్ లీడర్స్ సమ్మిట్ నిర్వహిస్తామని, బిమ్‌స్టెక్ హ్యాకథాన్, యంగ్ ప్రొఫెషనల్ విజిటర్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. కాగా, బంగాళాఖాతం ప్రాంతంలో భద్రత, సమ్మిళితత్వం పట్ల భాగస్వామ్య నిబద్ధతను సాకారం చేయడానికి బిమ్‌స్టెక్ సమావేశం బ్యాంకాక్ విజన్-2030ను ఆమోదించింది. థాయ్‌లాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఈ సదస్సుకు భారత్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, శ్రీలంక, భూటాన్ దేశాధినేతలు హాజరయ్యారు.

హిందువుల భద్రతకు భరోసా ఇవ్వండి

బిమ్స్‌టెక్ సదస్సు నేపథ్యంలో ప్రధాని మోదీతో బంగ్లాదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారు యూనస్ బ్యాంకాక్‌లో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయొద్దని యూనస్‌ను మోదీ ఈ సందర్భంగా హెచ్చరించారు. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీల భద్రతకు భరోసా ఇవ్వాలని కోరారు. గతేడాది ఆగస్టులో హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నుంచి ఈ రెండు దేశాల నేతలు కలుసుకోవడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య, సుస్థిర, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు. సరిహద్దు భద్రతపై కూడా నేతలు చర్చించారు. బిమ్‌స్టెక్ అధ్యక్ష పదవిని చేపట్టిన బంగ్లాదేశ్‌కు మోదీ అభినందనలు తెలిపారు. కాగా, హసీనా అప్పగింతపై మోదీ, యూనస్ ఈ భేటీలో చర్చించారని విదేశాంగ శాఖ శుక్రవారం తెలిపింది. దీనిపై ఇప్పుడు ఇంతకుమించి వ్యాఖ్యానించడం సరికాదని ఆ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీతో ప్రధాని మోదీ శుక్రవారం బ్యాంకాక్‌లో సమావేశమయ్యారు. ఇదిలా ఉండగా, బ్యాంకాక్‌లోని వాట్ ఫో ఆలయంలో విశ్రాంతి తీసుకుంటున్న భంగిమలో ఉన్న 46 మీటర్ల పొడవైన బుద్ధుడి విగ్రహాన్ని ప్రధాని మోదీ సందర్శించారు. నాలుగు సింహాలతో కూడిన అశోక చక్రం ప్రతిమను మందిరానికి బహూకరించారు.

## మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి

చంద్రబాబు ఆదేశించారు. పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని సూచించారు. ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలన్నారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. విద్య, వైద్య రంగాలు తమ ప్రాధామ్యాలని, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చువల్ విధానంలో ప్రాథమిక సేవలందేలా చూడాలన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా సీఎం సమీక్షించారు. రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడం, కొత్తగా మరో 13 డ్రగ్ డీ-ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్యుల ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. విజయనగరంలో కొత్తగా 8 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచాలని, కొవ్వూరు-నిడదవోలు సీహెచ్‌సీలు అప్‌గ్రేడ్ చేయాలని ఆదేశించారు.

కుప్పంలో డిజిటల్ సర్వేపై ఆరా

కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ సర్వే సెంటర్ పురోగతిని సీఎం అడిగి తెలుసుకున్నారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ఇది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ సర్వే సెంటర్ దోహదపడతుందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయని, టీబీ ఎలిమినేషన్ కింద 82,693 మంది గిరిజనులకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ చేయగా 5,072 మందికి పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని అధికారులు వివరించారు. 10,11,461 మంది గిరిజనులకు స్క్రీనింగ్ చేయగా 1977 మందికి సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్‌గా తేలిందన్నారు. రాష్ట్రంలో 95.60 శాతం జనన, మరణాల నమోదు జరిగిందని, 13,26,621 శిశు ఆధార్‌లు జారీ అయ్యాయని వివరించారు.

సీఎంను కలిసిన బాల పురస్కార్ గ్రహీత

జెస్సీరాజ్‌ను అభినందించిన చంద్రబాబు

ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీరాజ్ సీఎం చంద్రబాబును శుక్రవారం సచివాలయంలో కలిశారు. ఇటీవల తైవాన్‌లో జరిగిన అంతర్జాతీయ తైవాన్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో తాను సాధించిన విజయాలను సీఎంకు వివరించారు. ఈ పోటీల్లో జెస్సీరాజ్ రెండు బంగారు, ఒక వెండి, ఒక కాంస్య పతకాన్ని దక్కించుకున్నారు. జెస్సీరాజ్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించిన సీఎం ఆమెను అభినందించారు.

ఎన్టీఆర్ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే..

ఎన్టీఆర్ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇవాళ(శనివారం) పర్యటించనున్నారు. ఉదయం 10:15గంటలకు ఉండవల్లి నివాసం నుంచి హెలీకాప్టర్‌లో ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామానికి చేరుకుంటారు. స్థానిక ప్రజాప్రతినిధులతో 10:30కు సమావేశం అవుతారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. 11 గంటలకు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ గురుకులం రెసిడెన్షియల్ పాఠశాల, ముప్పాళ్లను సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. 12 గంటలకు ముప్పాళ్ల నిమ్మ తోటలో ఏర్పాటుచేసిన ప్రజా వేదిక వద్దకు సీఎం చంద్రబాబు చేరుకుంటారు. అక్కడ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవాల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అనంతరం విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను సీఎం చంద్రబాబు పంపిణీ చేయనున్నారు. పాదరక్షల తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసి, అక్కడే ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతారు. మధ్యాహ్నం రెండు గంటలకు ముప్పాళ్ల వేబ్రిడ్జి సైటుకు సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. తిరిగి నాలుగు గంటలకు చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో తిరిగి ఉండవల్లిలోని తన నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు.

## ఈ మేనమామ మోసగాడు

ఇచ్చారు. నాకు ఇవ్వలేదు. ఇచ్చిన షేర్లను జగన్ వెనక్కి అడుగుతున్నారు. ఇది సొంత తల్లికి కుమారుడు చేస్తున్న మోసం." అని ఆమె వాపోయారు. తల్లిమీద కేసు పెట్టినవాడిగాను, ఆస్తులు కాజేయడానికి సొంత మేనల్లుడు,మేనకోడలినే మోసం చేసిన మేనమామగాను జగన్ చరిత్రలో మిగిలిపోతారని విమర్శించారు. విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో శుక్రవారం విలేకరులతో షర్మిల మాట్లాడారు. తన హయాంలో నరేంద్ర మోదీకి జగన్ దత్తపుత్రుడు అన్నట్టు వ్యవహరించారని మండిపడ్డారు. మోదీ అనాడు రాష్ట్రం నోట్లో మట్టి కొట్టారని, ఇప్పుడు సున్నం కొట్టడానికి తిరిగి అమరావతికి ఆయన వస్తున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం చంపేస్తోందని ఆమె ఆరోపించారు. "పోలవరం ప్రాజెక్టును 41.15 మీటర్ల ఎత్తుకే పరిమితం చేయడంవల్ల అది బ్యారేజీ స్థాయికి పరిమితం అవుతుంది. కేవలం ఎత్తిపోతల పథకంగానే మిగిలిపోనుంది. ఇలాంటి ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి కలిగే ప్రయోజనం ఏమిటి? సహాయ, పునరావాస ప్యాకేజీని ఎగ్గొట్టేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ ఎత్తు వేసింది. 85 వేలమంది నిర్వాసితులకు అన్యాయం చేసింది. అయినా, కూటమినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌బీ వైసీపీ అధినేత జగన్ కూడబలుక్కున్నట్లుగా మౌనంగా ఉన్నారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్వేతపత్రం విడుదల చేయాలి." అని షర్మిల డిమాండ్ చేశారు.

## కంపిస్తోన్న భూమాత

గంటల్లో 4సార్లు భూమి కంపించగా, తాజాగా ఈ ఉదయం ఇరాన్ లో ప్రకంపనలు సంభవించాయి. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో భూకంపాలు నమోదవుతున్నాయి. నిన్నటి నుంచి మొదలైన భూకంపనలు ఈ ఉదయం కూడా జరుగుతున్నాయి. జపాన్ లో గత 24 గంటల్లో 4సార్లు భూమి కంపించగా, తాజాగా ఈ ఉదయం పలు దేశాల్లో స్వల్ప ప్రకంపనలు సంభవించాయి. అ ఉత్తర భారతంలోనూ భూ ప్రకంపనలు రికార్డవుతున్నాయి. అటు, నేపాల్‌ను శుక్రవారం సాయంత్రం స్వల్ప భూకంపం వణికించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 5.0 గా నమోదైంది. గరా?కోట్‌కు మూడు కి.మీ దూరంలో 20కి.మీ లోతులో భూకంప కేంద్రం రికార్డయ్యింది. ఈ ప్రభావంతో ఉత్తర భారతంలోనూ పలు ప్రాంతాల్లో కొన్ని సెకండ్లపాటు భూమి కంపించింది. ఇక, నేపాల్‌లో శుక్రవారం సాయంత్రం గం. 7.52 సమయంలో ప్రకంపనలు రికార్డయినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఆ సమయంలో ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్‌లలో పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. మరోవైపు.. పపువా న్యూ గినియాలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు అయింది. పశ్చిమ న్యూ బ్రిటన్ ప్రావిన్స్‌లోని కింబే పట్టణానికి 194 కి.మీ దూరంలో భూకంపం సంభవించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. 10 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. దీంతో సునామీ హెచ్చరికలు జారీచేశారు.

## కేసీఆర్ సమావేశం

ఫామ్ హౌస్‌లో నిన్న(మంగళవారం) కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ఏర్పాట్లు, నిర్వహణ, జన సమీకరణ వంటి అంశాలపై కేసీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ ఉండాలని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ సభను విజయవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సభలను నిర్వహించిన ఘనత వరంగల్‌కు ఉందని.. నాటి ఉద్యమ స్ఫూర్తితో మరోసారి పని చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో హైదరాబాద్‌తో పోటీపడేలా వరంగల్‌ను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన వింతగా ఉందని కామెంట్స్ చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వక్ఫ్ బిల్లుపై వైసీపీ వంచన

ఆనంద్‌బాబు దుయ్యబట్టారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. ముస్లిలకు కూటమి ప్రభు త్వం అండగా ఉంటుందని నాగుల్ మీరా అన్నారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న ఆకాంక్షతో అన్ని వర్గాలతోపాటు ముస్లింలు కూడా టీడీపీ కూటమికి అండగా నిలిచారన్నారు. వక్ఫ్ బిల్లులో ముస్లింలకు ఇబ్బందికరంగా ఉన్న మూడు అంశాలపై చంద్రబాబు దృష్టి సారించి, వాటికి సవరణలు ప్రతిపాదించారని అన్నారు. మాట తప్పడం మడమ తిప్పడం జగన్ పేటెంట్ అని, రాజ్యసభ సాక్షిగా ముస్లింలకు ద్రోహం చేశాడని ఆనంద్‌బాబు విమర్శించారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన ఆయనకు.. ఓట్ల కోసం ముస్లింను మోసం చేయడం పెద్ద లెక్కేమీ కాదన్నారు. మోదీ అరెస్టు చేయిస్తారనే భయం ఓ వైపు.. ముస్లిం ఓట్లు పోతాయనే భయం మరోవైపు.. జగన్‌ను ప్రభావితం చేయడంతో లోక్‌సభలో బిల్లును వ్యతిరేకించి రాజ్యసభలో బిల్లుకు మద్దతు పలికారని అన్నారు.

**జగన్ ద్వంద్వనీతి బయటపడింది: షిబ్లీ**

వక్ఫ్ బిల్లుపై వైసీపీ డ్రామాలాడుతోందని రాష్ట్ర మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫరూఖ్ షిబ్లీ ధ్వజమెత్తారు. ఎన్డీయేకు బలం ఉన్న లోక్‌సభలో వ్యతిరేకించి, బలం లేని రాజ్యసభలో అనుకూలంగా ఓటేసిందని.. జగన్ ద్వంద్వ నీతి రాజకీయం మరోసారి బయటపడిందని దుయ్యబట్టారు. బిల్లుకు రాజ్యసభలో మద్దతుగా ఓటేసిన వైసీపీ ఎంపీలు.. బయటికొచ్చాక వ్యతిరేకించినట్లు చెబుతున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ బిల్లు మైనారిటీలకు వ్యతిరేకమన్న వైసీపీ.. రాజ్యసభలో సైలెంట్‌గా మద్దతు పలికిందని ఆక్షేపించారు. మైనారిటీలపై జగన్ తీరు, వైసీపీ వెన్నుపోటు రాజకీయాలపై ముస్లింలు మండిపడుతున్నారని షిబ్లీ తెలిపారు.

## స్టీల్‌ప్లాంటుకు రూ.2,400 కోట్లు

పవర్ ప్లాంటు ఉంది. అయితే ఉక్కు ఉత్పత్తి పూర్తిస్థాయిలో జరగకపోవడంతో విద్యుదుత్పత్తికి అవసరమైన వ్యర్థ వాయువులు లభించడం లేదు. దాంతో యాజమాన్యం ఈపీడీసీఎల్ నుంచి విద్యుత్ తీసుకుంటోంది. నెలకు సగటున రూ.90 కోట్ల వరకు బిల్లు వస్తోంది. కొన్ని నెలలుగా దీనిని చెల్లించలేదు. దీనిపై ఉద్యోగ, కార్మిక సంఘాలు ఇటీవల ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్ ద్వారా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడారు. జీవీఎంసీకి ఆస్తి పన్ను, నీటిని ఉపయోగించుకుంటున్నందుకు విస్కోకి రూ.కోట్లల్లో చెల్లించాల్సి ఉందని, ఏడాదిన్నర వరకు బిల్లులు కట్టలేని పరిస్థితి ఉందని వివరించారు. సంఘాల అభ్యర్థనను పరిశీలించిన ప్రభుత్వం మంత్రివర్గంలో చర్చించి, ఆయా బిల్లుల మొత్తం సుమారు రూ.2,400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని నిర్ణయించింది. దీనికి ప్రత్యామ్నాయంగా కంపెనీలో ఆ మొత్తానికి సరిపడా ఈక్విటీ వాటా తీసుకోవాలని భావిస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంటులో వాటాల విక్రయానికి గతంలోనే ప్రకటన విడుదల చేశారు. అయితే ఇందులో వాటాలను కేంద్ర, ప్రభుత్వ సంస్థలు కొనుగోలు చేయకూడదనే నిబంధన పెట్టారు. సెయిల్‌తో విశాఖ ఉక్కును కొనిపించినా, లేదంటే అందులో విలీనం చేసినా తమ కష్టాలు తీరతాయని ఉద్యోగ, కార్మిక సంఘాలు కేంద్రాన్ని కోరాయి. అయితే దీనికి నిబంధనలు అంగీకరించవని, ప్రైవేటు సంస్థలు తప్పితే ఇంకెవరూ అందులో వాటాలు తీసుకోవడానికి వీల్లేదని కేంద్రం స్పష్టం చేసింది. దీనిప్రకారం ప్రభుత్వం సాయం చేయబోయే రూ.2,400 కోట్లకు ఈక్విటీ వాటా తీసుకునే అవకాశం ఉండదని, దీనిపై న్యాయపరమైన అభిప్రాయం తీసుకోవలసి ఉంటుందని ప్లాంటు వర్గాలు చెబుతున్నాయి. ఈక్విటీ తీసుకునే అవకాశం లేకపోతే ఆ మొత్తానికి సరిపడా ప్లాంటు భూములను ప్రభుత్వం కోరే అవకాశం ఉందని కార్మిక వర్గాలు పేర్కొంటున్నాయి.

## మహిళ మిస్సింగ్ కేసును చేదించి,

గాలింపు చేయగా, సదరు కొప్పిశెట్టి సంధ్యారాణి ఆచూకీ కాకినాడ నందు ఉన్నారని తెలుసుకొని, ఆమె వద్దకు పోలీస్ సిబ్బంది వెళ్లి ఆమెను విచారించగా ఆమెకు వివాహం అయ్యి తొమ్మిది సంవత్సరాలు అయినట్టు, అప్పటినుండి ఆమెకు పిల్లలు కలగకపోవడంతో వారి కుటుంబీకులు ఎంతో బాధతో ఉండేవారిని, చుట్టుపక్కల వారు కూడా ఆమెకు గర్భం రావడం లేదని అనుకుంటున్నట్లు, అయితే కుటుంబ సభ్యుల బాధను చూడలేక పైన పేర్కొన్న కొప్పిశెట్టి సంధ్యారాణి తనకు గర్భం వచ్చినట్లుగా తన కుటుంబ సభ్యులను నమ్మించాలనే ఉద్దేశ్యంతో రాజమండ్రి నందు హాస్పిటల్లో చూపిస్తే బాగుంటుందని చెప్పి అతని భర్తను తీసుకుని తరచూ రాజమండ్రి గోకవరం బస్సు స్టాండ్ దగ్గర గల జయ కిడ్నీ కేర్ హాస్పిటల్ కి వస్తున్నట్లు, అలా వచ్చిన సమయంలో ఆమె భర్తను బయట ఉంచి, ఈమె లోపలికి వెళ్లి ప్రెగ్నెన్సీ రాకపోవడానికి గల కారణాలను డాక్టర్ గారిని అడిగి బయటికి వచ్చేదని, బయటకు వచ్చి తన భర్తతో గర్భం వచ్చినట్లుగానే నమ్మించినట్లు, అలా కాలయాపన చేస్తూ వచ్చి ది.31.03.2025 వ తేదీనాడు కూడా తన భర్తను తీసుకుని హాస్పటల్ కి వచ్చి ది.03.04.2025 వ తేదీనాడు డాక్టర్ గారు తనకు డెలివరీ డేట్ ఇచ్చినట్లుగా అందరికీ చెప్పి నమ్మించినట్లుగా, అనంతరం ది.03.04.2025 వ తేదీ నాడు ఉదయం 11.00 గంటల సమయంలో ఆమె భర్తను వెంట బెట్టుకుని రాజమండ్రి జయ కిడ్నీ కేర్ హాస్పటల్ కు తీసుకుని వచ్చినట్లు అయితే విషయం వాళ్ల కుటుంబ సభ్యులకు తెలిసిపోతాదనే భయంతో ఆమె ఆటో ఎక్కి గోకవరం వెళ్ళినట్లు, అక్కడనుండి కాకినాడ వెళ్ళినట్లు, అంతట కాకినాడ ఆసుపత్రి నందు డెలివరీ అయ్యి ఇద్దరు అబ్బాయిలు పుట్టారని, కానీ ఆ ఇద్దరు కవళ పిల్లలను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుని పోయినారని తన కుటుంబ సభ్యులకు చెప్పినది. అనంతరం పోలీసు వారు వచ్చి సదరు విషయం పై జయ కిడ్నీ కేర్ నందు మరియు కాకినాడ ప్రభుత్వ హాస్పటల్ నందు విచారించగా సదరు పైన పేర్కొన్న కొప్పిశెట్టి సంధ్యారాణికి అసలు ప్రేగ్నన్సి రానట్లుగా తెలిసింది. ఆమె తన కుటుంబ సభ్యులను నమ్మించాలనే ఉద్దేశ్యంతో అందర్నీ నమ్మించినది. అనంతరం ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన గంటలలోనే తప్పిపోయిన మహిళ ఆచూకీ కనిపెట్టిన 3 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి అప్పారావు ని , సబ్ ఇన్స్పెక్టర్ షేక్ సుభాని, సిబ్బందినీ తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినారు.

## రజనీ, ఆమె మరిదికి పదేళ్లు శిక్ష పడే అవకాశం

### హైకోర్టుకు తెలిపిన ఏజీ దమ్మాలపాటి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి రూ.కోట్లు వసూలు చేశారనే ఆరోపణలతో ఏసీబీ నమోదు చేసిన కేసులో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని, ఆమె మరిది గోపీనాథ్ వేసిన పిటిషన్లపై హైకోర్టులో శుక్రవారం వాదనలు జరిగాయి. అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ.. ఏసీబీ అధికారులు నిందితులపై ఐపీసీ సెక్షన్ 386(చంపేస్తామని బెదిరించి బలవంతపు వసూళ్లకు పాల్పడడం) నమోదు చేశారని తెలిపారు. ఈ సెక్షన్ కింద 10 ఏళ్లు శిక్షపడేందుకు వీలుందని చెప్పారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఎస్. శ్రీరామ్, న్యాయవాది మహేశ్వరరెడ్డి వాదనలు వినిపిస్తూ.. కేసు వెనుక రాజకీయ కారణాలున్నాయని తెలిపారు. 41(ఏ) కింద నోటీసులు ఇవ్వకుండా, ఐపీసీ సెక్షన్ 386ను చేర్చారన్నారు. చంపేస్తామని బెదిరించి బలవంతంగా సొమ్ము వసూలు చేసినట్లు ఫిర్యాదులో ఎక్కడా లేదన్నారు. కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటామన్నారు. అయితే, ఏసీబీ తరఫున ఏజీ పూర్తిస్థాయి వాదనల కోసం విచారణను న్యాయమూర్తి జస్టిస్ టి. మల్లికార్జునరావు ఈ నెల 8కి వాయిదా వేశారు. వైసీపీ హయాంలో విజిలెన్స్ తనిఖీ పేరుతో తనను బెదిరించి, రూ.2.20 కోట్లు వసూలు చేశారని పల్నాడుజిల్లాలోని లక్ష్మీబాలాజి స్టోన్ క్రషర్స్ మేనేజింగ్ పార్టనర్ నల్లపనేని చలపతిరావు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. కాగా, విడదల రజని పీఏ దొడ్డా రామకృష్ణ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ కూడా ఈ నెల 8కి వాయిదా పడింది.

# గాయపడిన తోటి డ్రైవర్‌కు ఆర్థిక సహాయం అందజేత



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం కామనగరువు మెండువారిపేట కి చెందిన మాగాపు సునీల్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ కు గురై అమలాపురం శ్రీనిధి హాస్పటిల్ లో చికిత్స పొందుతున్నాడు. అమలాపురం రథసారథి యూనియన్ సభ్యులు శుక్రవారం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకొని వైద్యం ఖర్చుల నిమిత్తము అమలాపురం రథసారథి యూనియన్ తరుపున ప్రెసిడెంట్ వాసంశెట్టి సత్యానందం చేతుల మీదుగా 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దంగేటి దుర్గా ప్రసాద్,సెక్రెటరీ మంద దుర్గారావు, అకౌంటెడ్ యర్రా నరసింహ స్వామి, మెంబెర్స్ జంగా వెంకటేష్,గెద్దం శ్రీరామ్ కుమార్ మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



## స్థానిక ఎమ్మెల్యే గిడి సత్యనారాయణ

**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజవర్గం అంబాజీపేట మండలం వక్కలంక గ్రామంలో చెరువు గట్టున రజక సామాజిక వర్గానికి చెందిన ముక్కామల సూర్యకాంతం, కేశనకుర్తి లక్ష్మిల కు చెందిన రెండు తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అయినవి. బాధిత కుటుంబాలకు గురువారం స్థానిక ఎమ్మెల్యే గిడి సత్యనారాయణ నిత్యవసర సరుకులు, వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కేంద్రంలో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చాయని కాకినాడ అర్బన్ జాయిన్-1సబ్ రిజిస్ట్రార్ ఆర్.వి.రామారావు పేర్కొన్నారు.పైలట్ ప్రాజెక్టుగా కాకినాడ,అమలాపురం, రాజమహేంద్రవరం జిల్లా కేంద్రాలలో ఈ స్లాట్ బుకింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మిగిలిన ప్రాంతాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎప్పటిలా ఆఫ్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని అన్నారు.కక్షిదారులు తేదీ, సమయం ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకుని నిర్దేశించిన సమయానికి వస్తే అర గంటలో రిజిస్ట్రేషన్ పూర్తయి, ఒరిజినల్ దస్తావేజులు ఇస్తారన్నారు. బుక్ చేసుకున్న సమయానికి కక్షిదారులు రాలేకపోతే అదే రోజున కార్యాలయ పనివేళల్లో వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చునని అన్నారు. అదే స్లాట్ బుకింగ్ మరుసటిరోజు ఉపయోగించుకోవడానికి రూ.200/-చలనా కట్టి పునరుద్ధరణ చేసుకోవచ్చునన్నారు.ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కక్షిదారులకు వేచి ఉండే సమయం ఆదా అవుతుందన్నారు. మిగిలిన సేవలు యధాతధంగా జరుగుతాయని తెలిపారు.

### వక్ఫ్ బోర్డు ఆస్తుల బిల్లును ఆమోదానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ

# నల్ల రిబ్బనులతో నిరసన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శుక్రవారం ఉదయం రాజమండ్రి స్థానిక జాంపేట ఆజాద్ చౌక్ సెంటర్ లో కేంద్రంలో ఉన్న బి.జె.పి. ఎన్.డి.ఏ కూటమి వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలలో ఆమోదించడం, ఆమోదించిన తర్వాత రాష్ట్రపతికి పంపడాన్ని నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నల్ల రిబ్బనులు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఒక ముస్లిం తన ఆస్తిని విరాళంగా ఇవ్వాలంటే కనీసం ఐదు ఏళ్ళు పాటు ముస్లిం మతంలో అతను, ఆమె ఉన్నట్లు ప్రభుత్వం దగ్గర నుండి ధృవీకరణ పత్రం కావాలని, భారతదేశంలోని ముస్లింలకే ఈ నిబంధన ఎందుకు భారతదేశంలోని అన్య మతస్తులకు ఎందుకు లేదు,ఈ బిల్లు భారతదేశ రాజ్యాంగ విరుద్ధంగా ఉందని, వక్ఫ్ బోర్డులో అన్య మతస్తులు ఉండవచ్చు అనేది చాలా తప్పని, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఒకవైపు ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇస్తూనే మరోవైపు ముస్లింల హక్కులు హరించే విధంగా పార్లమెంటులో కూటమి ప్రభుత్వ పార్లమెంటు సభ్యులకు విప్ జారీ చేసిందని, వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల మత స్వేచ్ఛను హరించే విధంగా ఉందని, భారతదేశ స్వతంత్ర పోరాటంలో ముస్లింల పాత్ర అమోఘమైనదని, స్వతంత్రోద్యమంలో అప్పుడు ఆర్.ఎస్.ఎస్. వారు బ్రిటిష్ వారిని క్షమాభిక్ష కోరి ఆర్.ఎస్.ఎస్. వాళ్లు బానిసలుగా పని చేశారని, ఎన్డీఏ కూటమిలో ఉన్న ముస్లింలు వెంటనే ఎన్డీఏ కూటమి నుండి బయటికి వచ్చేయాలని ఎన్డీఏ కూటమికి సపోర్ట్ చేయకూడదని అన్నారు. రాజమహేంద్రవరం సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్ మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి ముస్లిం ఈ బిల్లుని వ్యతిరేకించాలని తద్వారా తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్, హర్షద్, కొండరాజు,బెజవాడ రంగారావు, ఎండి రఫీ ఉల్లా బేగ్,ఎండి ఫసి ఉల్లా బేగ్, ఎండి హబీబుల్లా బేగ్, కాలీషా మస్తాన్, డాక్టర్ వడయార్, డాక్టర్ శ్రీనివాస్ వడియార్, మోతా శారద, షేక్ లలిత,ఎండి షహన్షా, బిల్డర్ బాబి, యాళ్ల వీరభద్రరావు, బత్తిన చంద్రరావు,పి. సత్యనారాయణ రాజు, యు.సత్తిబాబు,దెయ్యాల రాజు,దడాల సత్యనారాయణ, దయ్యాల కృష్ణ, డి. రమణ, ఎం. వెంకటరాజు, తూర్పుగోదావరి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు,టౌన్ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు,సిటీ మండల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన బిల్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వడ్డి ఏడుకొండలుకు

# ఉగాది నంది పురస్కారం



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:**
కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం సుంకరపాలెం వాస్తవ్యులు విశ్వజన జన కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత వడ్డి ఏడుకొండలుకు ఆయన చేసిన విద్య వైద్య క్రీడా కలలు మరియు సేవా కార్యక్రమాలను గుర్తించి శుక్రవారం ఏకేసి రోటరీ హాల్ రాజమండ్రిలో జరిగిన ఉగాది నంది పురస్కార అవార్డు సభలో ఆంధ్రప్రదేశ్ సంస్కృతిక పర్యాటక సినీ మాటో గ్రాఫి శాఖామత్యులు కందుల దుర్గేష్ మరియు త్రిబుల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ గజల్ శ్రీనివాస్ చేతుల మీదగా ఉగాది నంది పురస్కార అవార్డు అందుకున్నారు. మంత్రి దుర్గేష్ అవార్డు గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంపై బాధ్యత రెట్టింపు అయిందని మీయొక్క సేవలు ఇంకా ఎక్కువ కొనసాగించాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో కత్తిమండ ప్రతాప్ సీఈవో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళా వేదిక నర్సిపల్లి హారిక బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గుబ్బల రాంబాబు స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు రెండు తెలుగు రాష్ట్రాల అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

### విద్యార్థుల సౌకర్యార్థం

# ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి

### క్యాప్కో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని క్యాప్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ఎస్ రామకృష్ణ, జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు గొట్టిముక్కల అనంతరావు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాలకోట వెంకటేశ్వరరావులు కోరారు. శుక్రవారం వారు రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపోలో జిల్లా పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి షర్మిల అశోక ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్స్, కాలేజీల సమయంలో బస్సులు విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా లేకపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు ఆర్టీసీ బస్సులలో కిక్కిరిసి ప్రయాణించడంతోపాటు, బస్సు బయట సేఫ్టీ రాడ్లను సైతం పట్టుకొని వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నా రన్నారు. దీనివల్ల విద్యార్థులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు కాలేజీలకు వెళ్లి వచ్చే సమయాలలో ఆయా రూట్లలో అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు తరచు ఆరోగ్య పరీక్షలు చేయాలని, బస్సుల ఫిట్మెంట్ సైతం ఎప్పటికప్పుడు చెక్ చేయాలన్నారు. వినయోగదారుల చట్టంపై ప్రతీ ఆర్టీసీ బస్ స్టాండ్ లో అవగాహన కల్పించాలన్నారు, కరపత్రాలు అందిస్తామన్నారు. బస్ స్టాండ్ లోని వ్యాపార దుకాణాలల్లో ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆర్టీసీ డిపిటివో స్పందిస్తూ ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు నడుపుతామన్నారు. తరచూ బస్సు డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, బస్సుల ఫిట్మెంటేషన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని, ఎంఆర్పీకి మించి అమ్మకూడదని ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

### కాకినాడ జిజిహెచ్ అభివృద్ధిపై

# ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి

**పార్లమెంట్ జీరో అవర్‌లో ప్రస్తావన**

**ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన క్రింద అభివృద్ధి చేయాలని వినతి**



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు ఆరోగ్య ప్రదాయినిగా పేరుగాంచిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి( జిజిహెచ్) ను అభివృద్ధి చేసేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే పలుమార్లు ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో కలిసి జి జి హెచ్ ను సందర్శించి సౌకర్యాలపై ఆరా తీసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తాజాగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారం లోక్ సభ జీరో అవర్లో కాకినాడ జిజిహెచ్ అభివృద్ధిపై ప్రస్తావించారు. అనేక దశాబ్దాలుగా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రాణదారంగా నిలవడంతో పాటు భవిష్యత్తు తరాలకు వైద్య నిపుణులను అందిస్తున్న రంగరాయ వైద్య కళాశాలకు బోధనా ఆసుపత్రిగా పనిచేస్తుందని తెలిపారు. కాకినాడ జి జి హెచ్ లో గత ఏడాది 8 లక్షల మంది ఔట్ పేషెంట్లకు, 70,000 మంది ఇన్ పేషెంట్లకు చికిత్స అందించడంతోపాటు, 45,000 శాస్త్ర చికిత్సలు, 7 లక్షల ల్యాబ్ పరీక్షలు నిర్వహించిందని గుర్తు చేశారు. అయితే ఆసుపత్రిలో సాధారణ సేవలతో పాటు, కీలకమైన కార్డియాలజీ, అంకాలజీ, న్యూరో సర్జరీ వంటి ప్రత్యేక విభాగాలు ఉన్నప్పటికీ సిబ్బంది కొరత, ఆధునిక పరికరాల కొరత, సరైన వసతులు లేకపోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో క్యాన్సర్ చికిత్సలో రాష్ట్రంలోనే అగ్రగామిగా పేరుగాంచిన కాకినాడ ఆసుపత్రి నేడు వసతుల లేమితో రోగులకు ఆధునిక వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఆసుపత్రి అభివృద్ధి చెందకపోవడం, సరైన మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో వైద్యులపై ఒత్తిడి పెరిగి తద్వారా రోగులకు, వైద్యులకు మధ్య అవాంతరాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీన్ని అధిగమించి, భవిష్యత్తులో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కాకినాడ జి జి హెచ్ ను ప్రధానమంత్రి స్వస్త్య సురక్ష యోజన కింద అభివృద్ధి చేయడంతో పాటు ఆసుపత్రిని సంపూర్ణ క్యాన్సర్ చికిత్స కేంద్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు, తద్వారా ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చి పేదలకు మేలు జరుగుతుందన్నారు. కాకినాడ జిజిహెచ్ లో అన్ని విభాగాలను అభివృద్ధి చేసి, కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సమగ్ర నివేదికతో త్వరలో వ్యక్తిగతంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలుస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

### ఫార్మసిస్టూ విద్యార్థిని

# అంజలి మృతి బాధాకరం


**ఆమె కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థించేవాడిని**

**వ్యక్తిగతంగా మా ట్రస్టు నుంచి రూ.2 లక్షలు అందిస్తాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఫార్మసిస్టూ విద్యార్థిని అంజలి మృతి బాధాకరమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద అంజలి తల్లిదండ్రులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంజలి సంఘటన తర్వాత తాను ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నానని, ఆమె కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థించేవాడినని చెప్పారు. తలిదండ్రులకు ఆమె లేని లోటు ఎవరూ తీర్చలేనిదని, వారికి తాను పూర్తిగా అండగా ఉంటానని ఇచ్చారు. వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు వ్యక్తిగతం తమ ట్రస్టు ద్వారా రూ.2 లక్షలు సాయం ప్రకటించారు. ప్రభుత్వం నుంచి రావాలసిన సాయం వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే తాను హెూం మంత్రి అనిత దృష్టికి తీసుకు వెళ్లానని, ఆమె విచారం వ్యక్తం చేసి వెంటనే మంత్రి నారా లోకేష్ తో మాట్లాడారని వారు ఈ అంశాన్ని సీఎం చంద్రబాబుకు చెప్పి ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ఈ కేసు విషయంలో పోలీసులు చాలా పారదర్శకంగా పని చేస్తున్నారని, అంజలి మృతికి కారణమైన వ్యక్తిని ఇంటారాగేషన్ చేయడానికి కస్టడీకి అడుగు తున్నారని చెప్పారు. ఆసుపత్రిలో సీసీ పుటేజీని ఐవీఆర్ ద్వారా తీసుకుని పోలీసులు పరిశీలిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని క్షుణ్ణంగా చూస్తోందని ఆయన చెప్పారు. అంజలి మృతికి కారణమైన వ్యక్తికి శిక్ష పడేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అంంజలి రూమ్మేట్స్ ను కూడా ఒక్కొక్కరిని పిలిచి వివరాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు. అంజలి సామాజిక వర్గానికి చెందిన జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ, పెరికి కుల కార్పొరేషన్ చైర్మన్ కూడా దగ్గరే ఉండి ఆ కుటుంబానికి న్యాయం జరిగేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు.



శనివారం 5-4-2025
www.viswamvoice.com
ఎడిటోరియల్
విశ్వ వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# ఎడిటర్ వాయిస్

## ఇకనైనా బుద్ధొస్తుందా?

ఇళ్ళ కూల్చివేతపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఈనెల 1వ తేదీన ఇచ్చిన తీర్పు ఉత్తరప్రదేశ్‌లోని బుల్డోజింగ్ ప్రభుత్వానికి గట్టి చెంపదెబ్బ. ప్రయాగరాజ్‌లో ఇళ్ళ కూల్చివేత బాధితులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం ఆరు వారాల్లో చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించటం మంచి పరిణామం. "ఈ దేశంలో చట్టాలు, నియమ నిబంధనలు ఉన్నాయి. వాటిని కాలదన్ని కూల్చివేతలకు పాల్పడడం అమానవీయం. నివాస గృహాలను కూల్చివేయడం ఒక ఫ్యాషన్‌గా మారకూడదు." అని జస్టిస్ అభయ్ ఓక్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం చీవాట్లు పెట్టింది. యోగి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇలా తలంటడం ఇదే మొదటిసారి కాదుబీ బుల్డోజింగ్ అన్యాయాన్ని తలకెత్తుకున్న ప్రతిసారీ మొట్టికాయలు వేస్తూనే ఉంది. అయినా, బుద్ధి తెచ్చుకోని బిజెపి ప్రభుత్వం అదే అనాగరిక ధోరణిని తమ పార్టీ ఏలుబడిలో ఉన్న ఇతర రాష్ట్రాలకూ పాకించింది. దీనిపై గతంలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించే ప్రతీకార ధోరణికి స్వస్తి చెప్పాలని, అధికారులే న్యాయమూర్తుల పాత్ర పోషించటం సరైంది కాదని స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాల పట్ల వ్యవహరించాల్సిన విధివిధానాలను కూడా ప్రకటించి, అవి దేశం మొత్తానికి వర్తిస్తాయని చెప్పింది. బిజెపి పాలకులు వాటిని బేఖాతరు చేసి, ఇష్టారాజ్యంగా వ్యవహరించటం దారుణం. ఉత్తరప్రదేశ్‌లో యోగీ ఆదిత్యనాథ్ నేతృత్వాన ఉన్న కాషాయ ప్రభుత్వం తొలుత ఈ బుల్డోజింగ్ విధ్వంసానికి తెర లేపింది. రాజకీయ భిన్నాభిప్రాయం కలిగి ఉన్నవారిపైనా, తమకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేసిన వారిపైనా బుల్డోజర్‌ను ఒక అధికారిక ఆయుధంగా మార్చుకుంది. 'మీ ఇళ్లపైకి బుల్డోజర్లు పంపిస్తాం.. జాగ్రత్త!' అని పలువురు బిజెపి నాయకులు నిరసనకారులను బెదిరించటం రివాజుగా మారిపోయింది! ముఖ్యంగా ఒక మతాన్ని లక్ష్యంగా పెట్టుకొని కూల్చివేతల దుర్మార్గం ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, అస్సాం, మహారాష్ట్ర తదితర బిజెపి పాలిత రాష్ట్రాల్లో కొనసాగుతోంది. 2021లో ప్రయాగరాజ్‌లో అతీక్ అహ్మద్ అనే గ్యాంగ్‌స్టర్‌ని ఎన్‌కౌంటర్ చేశారు. తరువాత అతడి ఆక్రమిత ఆస్తులంటూ ఒక స్థలంలో ఉన్న ఇళ్లను ఏకపక్షంగా బుల్డోజర్లతో కూల్చేశారు. బాధితులు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయిస్తే, కూల్చివేత సరైందేనంటూ బుల్డోజింగ్‌ని సమర్థించింది. దీంతో, వారు సుప్రీంకోర్టు మెట్లెక్కారు. అక్కడి ధర్మాసనం కేసును సాకల్యంగా విచారించి, బాధితులకు బాసటగా నిలిచింది. చట్టవ్యతిరేకమైన, రాజ్యాంగ విరుద్ధమైన బుల్డోజింగ్‌ని ఒక సంస్కృతిగా మార్చే ప్రయత్నం చేస్తోంది బిజెపి.కండ కావరంతో బాధితులకు నిలువ నీడ లేకుండా చేయడమే కాదుబీ తన పరివార శక్తులతో ఆ బాధితులకు వ్యతిరేకంగా ద్వేషాన్ని రెచ్చగొడుతోంది. ఈ నీచ రాజకీయాన్ని విమర్శిస్తూ అనేక ప్రజాస్వామిక సంస్థలూ, పార్టీలూ నిరసన గళం వినిపిస్తున్నాయి. పార్లమెంటులో సిపిఎం సభ్యులూ, ఇతరులూ గట్టిగా మాట్లాడారు. అయినా, బిజెపి తన కక్షపూరిత విధానాన్ని వదులుకోలేదు. ఎన్‌ఆర్‌సి %-% సిఎఎ నిరసనల్లో పాల్గొన్న వారిని, వివిధ సందర్భాల్లో పాలకపక్షానికి వ్యతిరేకంగా ర్యాలీలు జరిపిన వారిని లక్ష్యంగా పెట్టుకొని వారి నివాసాలను కూల్చివేసింది. ఇటీవల స్టాండింగ్ కమెడియన్ కునాల్ క్రమ్రాపైనా కాషాయ శక్తులు ఇలాగే విరుచుకుపడ్డాయి. ఆయన కార్యక్రమాలు నిర్వహించే ముంబైలోని స్టూడియోను కూల్చివేశారు. అదే రాష్ట్రంలో ఫిబ్రవరి 23న ఒక బాలుడు తన ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తూ, పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశాడంటూ స్థానికులు ఆరోపిస్తే, ఆగమేఘాల మీద ఆ బాలుడి తల్లిదండ్రులను పోలీసులు అరెస్టు చేశారు. వారు కస్టడీలో ఉండగానే, వారి ఇంటిని, దుకాణాన్ని కూల్చేశారు. నేరారోపణ, నిరూపణ, శిక్ష నిర్ధారణ వంటివి ఒక క్రమపద్ధతిలో జరగాలని, నేరారోపణ చేసినవాళ్లే తీర్పును వెలువరించి, శిక్షలు అమలు చేయడం నేరం అవుతుందని గత నవంబరులోనే సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. దానికి అనుగుణంగానే తాజాగా తీర్పును వెలువరించటం హర్షణీయం. భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటమే లక్ష్యంగా బరి తెగిస్తున్న బుల్డోజింగ్ పాలకులకు ఈ తీర్పు కనువిప్పు కావాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# అమెరికా విముక్తి పేరుతో ప్రపంచంపై దాడి!





అదిరింపులు, బెదిరింపులతో దారికి తెచ్చు కోవాలని చూశాడు. వాటితో ఒరిగేదేమీ లేదు. మాకెంత నష్టమో మీకూ అంతే నష్టం తప్పదంటే పోరుకు సిద్ధమే అంటూ ఒక్క దేశమూ లొంగలేదు. చివరికి తొడగొట్టి బస్తీమే సవాల్ అంటూ 50 దేశాల మీద డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి దిగాడు. పన్ను అస్త్రాన్ని ప్రయోగించాడు. అమెరికాలో ఆర్థిక అత్యవసర పరిస్థితి చట్టానికి దుమ్ము దులిపి వినియోగంలోకి తెచ్చాడు. యాభై దేశాల మీద వివరాలు ప్రకటించినప్పటికీ కనీసం 100 దేశాలు ప్రభావితం అవుతాయని చెబుతున్నారు. దాంతో దేశాలూ, నేతలూ%ొ%కాస్త వెనుకా ముందూ చూసుకొని తమ శస్త్రాలను సంధిస్తారు. విముక్తి దినంగా ప్రకటించిన ఏప్రిల్ రెండవ తేదీ సుంకాలతో 30 లక్షల కోట్ల డాలర్లు లేదా నలుగురున్న కుటుంబం మీద మూడు లక్షల డాలర్ల మేర భారం పడుతుందని అమెరికా మాజీ విత్త మంత్రి, ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్తగా పని చేసిన లారెన్స్ హెచ్ సమర్స్ హెచ్చరించాడు. ఇది రాసిన సమయానికి ఒక్క నరేంద్ర మోడీ తప్ప అనేక దేశాల నేతలు ఇప్పటికే స్పందించారు. ఔషధాలు, మరికొన్నింటి మీద పన్నులను మినహాయించినట్లు, అందువలన మన మీద పెద్దగా ప్రభావం ఉండదనే విశ్లేషణలు వెలువడినప్పటికీ స్టాక్‌మార్కెట్ వడిదుడుకులకు లోనైంది. కొన్ని పన్నులు గురువారం నుంచి అమల్లోకి రాగా మిగిలినవి క్రమంగా వస్తాయి. వస్తుసేవల ఎగుమతుల్లో తలసరి 2,638 (2023 జనాభా) డాలర్లు ఉన్న చైనా మీద 34 శాతం, 538 డాలర్లున్న మన మీద ట్రంప్ 26 శాతం పన్ను విధించాడు. మొత్తం మీద కనీసంగా పది శాతం, దేశాల వారీ అమెరికా దిగుమతులు మీద ఎంత పన్ను విధిస్తే దానిలో సగం అమెరికా విధించింది. చైనా 67, భారత్ 52 శాతాలుగా ఉన్నందున వాటి మీద సగం విధించాడు. గరిష్టంగా కంపూచియా మీద 49 శాతం, వియత్నాంపై 46 శాతం మోపాడు. యాభై దేశాలకూ ఇదే ప్రమాణాన్ని పాటించాడు తప్ప నరేంద్ర మోడీతో ఉన్న స్నేహం కారణంగా మనకు ప్రత్యేక రాయితీ ఇచ్చిందేమీ లేదు. గ్రామాల్లో రెండు సామాజిక తరగతులు రైతుల ఇళ్లలో భోజనం చేయరుగానీ వారి నుంచి పాలు, పెరుగు, మజ్జిగల స్వీకరణకు మినహాయింపులు ఇస్తున్నట్లుగానే అమెరికాకు అవసరమైన వాటికి సుంకాల నుంచి మినహాయించారు లేదా నామమాత్రంగా విధించారు. అలా మన దేశం నుంచి ఔషధాలు, ఐటి, సెమీ కండక్టర్లు, రాగి, కలప, కొన్ని ఖనిజాలు వీటిలో ఉన్నాయి. దీని అర్థం మనకు శాశ్వత మేలు కాదు. తక్షణ ఉపశమనం మాత్రమే. తమ వ్యవసాయ, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకొని వాణిజ్య అసమతూకాన్ని సరి చేయాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. దానికోసం వాణిజ్య ఒప్పందం పేరుతో చర్చలు జరుపుతూ ఒత్తిడి తెస్తోంది. దాన్లో మోడీ సర్కార్ లొంగిపోయి దిగుమతులకు తలుపులు బార్లా తెరిస్తే సరే లేకుంటే ఇప్పుడు మినహాయించిన వాటినీ ట్రంప్ వదలడని గ్రహించాలి. తన తొత్తు ఇజ్రాయిల్ మీదా 17 శాతం విధించిన అంశాన్ని మరచిపోరాదు. ప్రధాని మోడీ మంచివాడు, తనకు గొప్ప స్నేహితుడని అయితే భారత్ చెడ్డది, తమ పట్ల సరిగా వ్యవహరించటం లేదని డోనాల్డ్ ట్రంప్ అన్నాడు. ఇది బిస్కెట్ వేయటం తప్ప మరొకటి కాదు, అందుకే మోడీ మౌనంగా ఉన్నారా! ఏమో ఎవరికి తెలుసు? పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నా ఇంతవరకు పన్ను ప్రతిపాదనలు మనకు మేలు చేసేవా హానికరమా అన్నది ఏదో ఒకటి చెప్పకుండా 140 కోట్ల జనాభాకు తాను జవాబుదారీ, తనవి సురక్షిత హస్తాలని ఎలా చెప్పుకోగలరు? కెనడా, ఇటలీ, బ్రెజిల్, జపాన్, దక్షిణ కొరియా, థారులాండ్, ఐరోపా సమాఖ్య, తదితర దేశాలు వెంటనే స్పందించాయి. ప్రస్తుతం ప్రపంచ దిగుమతుల్లో అమెరికా వాటా 16 శాతం కాగా వాటిన్నింటి మీద పన్నులు పెరుగుతాయి, ఎంత అయితే అంత దాదాపుగా అమెరికా వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. ఎప్పటి నుంచో అమెరికా వైపు నుంచి ఇలాంటి బెదిరింపులు వెలువడుతున్న కారణంగా అనేక దేశాలు తమ ఎగుమతులకు వేరే మార్కెట్లను చూసుకుంటున్నాయి. చైనా వద్ద భారీ మొత్తంలో వాణిజ్య మిగులు పేరుకు పోతున్న కారణంగా దాని వద్ద డాలరు నిల్వలు కూడా ఏ దేశం వద్దా లేనన్ని ఉన్నాయి. అందువలన అది ట్రంప్ దాడిని తట్టుకోగలదు, మన వంటి దేశాల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. ట్రంప్ ప్రయాణం నల్లేరు మీద నడక కాదు. కెనడాపై పన్నులు విధించడాన్ని వ్యతిరేకిస్తూ సెనెట్‌లో జరిగిన ఓటింగ్‌లో నలుగురు అధికారపక్ష సెనెటర్లతో సహా మెజారిటీ 51 మంది ఒక తీర్మానాన్ని ఆమోదించారు. మిత్రులు, శత్రువులు అని లేకుండా అందరి మీద యుద్ధం ప్రకటించిన అమెరికా ఈ విషయంలో ఒంటరైంది. అన్ని దేశాలూ కలసి దాని మెడలు వంచుతాయా లేదా రాజకీయాలకు తెర లేపుతాయా అన్నదే ప్రపంచం ముందున్న సమస్య.

# క్రీడాకారులకు పోషకాల ఆహారం..



ఆహారంతోనే ఆరోగ్యం. ఆరోగ్యముంటే ఆహార్యం బాగుంటుంది. ఈ రెండూ బాగుండాలంటే వ్యాయామం తప్పనిసరి. యుక్తవయసులో పిచ్చాపాటి ఆటలు కాకుండా ఒక నిర్దిష్టమైన క్రీడలు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఆటల్లో అలసిపోకుండా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలి. క్రీడాకారులు అన్నివిధాలా పోషకాలు శరీరానికి అందేలా జాగ్రత్తలు తీసుకోవాలి. మరి అలాంటి పోషకాహారాలలో కొన్నింటిని తయారుచేసుకోవటం ఎలాగో తెలుసుకుందాం.

**ఎగ్ ధమ్ బిర్యాని..**

కావలసినవి : బాస్మతి బియ్యం-ఒకటిన్నర గ్లాసు, నీళ్ళు-3 గ్లాసులు, బిర్యాని ఆకు, షాజీరా-1/2 స్పూను, లవంగాలు-4, దాల్చిన చెక్క-అంగుళం, యాలకులు-2 గుడ్లు- 8, ఉల్లిపాయలు-2, పసుపు-1/2 స్పూను, కారం- 2 స్పూన్లు, ఉప్పు-తగినంత, బిర్యానీ మసాలా-1/2 స్పూను, గరం మసాలా-1/2 స్పూను, ధనియాల పొడి-స్పూను

తయారీ : ఒక గిన్నెలో బియ్యం, నీళ్లు పోసుకోవాలి. బిర్యాని ఆకు, షాజీరా, లవంగాలు, దాల్చిన చెక్క, యాలకులు, రెండు స్పూన్ల నూనె వేసి 70 శాతం ఉడికించాలి. అడుగు మందంగా ఉన్న గిన్నెలో పావు కప్పు నూనె వేడిచేసి సన్నగా, పొడవుగా తరిగిన ఉల్లిపాయ ముక్కల్ని బ్రౌన్ కలర్ వచ్చేంత వరకూ వేయించి గిన్నెలోకి తీసుకోవాలి. ఆ నూనెలోనే కారం, పసుపు, ఉప్పు వేసి ఉడికించిన కోడిగుడ్లను గోల్డెన్ కలర్ వచ్చేలా వేయించి, వేరే గిన్నెలోకి తీసుకోవాలి. మరల బిర్యాని ఆకు, షాజీరా, లవంగాలు, దాల్చిన చెక్క, యాలకులు పైన వేసిన కొలతలతోనే వేసుకోవాలి. దానిలో పావుకప్పు ఉల్లిపాయ ముక్కలు, నాలుగైదు పచ్చిమిర్చి చీలికలు, రెండు స్పూన్ల అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేంత వరకూ వేయించాలి. పసుపు, కారం, ఉప్పు, బిర్యానీ మసాలా, గరం మసాలా, ధనియాల పొడి వేసి సిమ్‌లో నిమిషం పాటు వేయించాలి. తర్వాత వేయించి పెట్టుకున్న కోడిగుడ్లు, కొత్తిమీర, పుదీనా వేసి రెండు మూడు నిమిషాలు మూతపెట్టి ఉడికించి వేరే గిన్నెలోకి తీసుకోవాలి. ఈ గిన్నెలోనే ఉడికించిన అన్నం, దానిపై ఫ్రైడ్ ఆనియన్స్, ఎగ్ మసాలా, కొత్తిమీర, పుదీనా ఒక పొరలా వేసి, ఇదే పద్ధతిలో మిగిలినవి రెండో పొరగా వేసి పైన రెండు స్పూన్ల నెయ్యి వేయాలి. మూడు నాలుగు స్పూన్ల నీటిలో పావు స్పూను పసుపు కలిపి బిర్యానీపై చిలకరించాలి. గిన్నెను పూర్తిగా కవర్‌చేసేలా మూత పెట్టి (ఆవిరి బయటికి పోకుండా) దానిపై బరువు పెట్టాలి. సిమ్‌లో పది నిమిషాలు ఉడికించి, స్టవ్ ఆపాలి. అంతే ఘుమఘుమలాడే ఎగ్ ధమ్ బిర్యానీ రెడీ.



నుచినుండేలు : కావలసినవి : పెసరపప్పు-1/4 కప్పు, కందిపప్పు-1/4 కప్పు, పచ్చిశనగపప్పు-1/4 కప్పు, మినపప్పు-1/4 కప్పు, బియ్యం-2 స్పూన్లు, ఎండుమిర్చి-6, జీలకర్ర-స్పూను, అల్లం తరుగు- స్పూను, పచ్చిమిర్చి తరుగు-2, పచ్చికొబ్బరి తురుము- 1/2 కప్పు, ఉల్లిపాయ తరుగు-1/2 కప్పు, కొత్తిమీర తరుగు-1/4 కప్పు, కరివేపాకు- 2 రెబ్బలు, మిరియాల పొడి-స్పూను, ఉప్పు-తగినంత, నెయ్యి- 1/4 కప్పు

తయారీ : ఒక గిన్నెలోకి పైన పేర్కొన్న పప్పులు, బియ్యం, ఎండుమిర్చి శుభ్రంగా కడిగి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం మళ్ళీ ఒకసారి కడిగి, బరకగా మిక్సీ పట్టుకోవాలి. దీనిలో జీలకర్ర, అల్లం, పచ్చిమిర్చి తరుగు, పచ్చికొబ్బరి తురుము, ఉల్లిపాయ తరుగు, కొత్తిమీర తరుగు, కరివేపాకు, మిరియాల పొడి, ఉప్పు వేసి నీళ్ళు పోయకుండా కలుపుకోవాలి. ముద్ద చేయటానికి వీలుగా వచ్చిన తర్వాత ఓవెల్ షేప్‌లో చేసుకుని, ఇడ్లీ పాత్రలో పెట్టి పావుగంట ఆవిరి మీద ఉడికించాలి. అంతే ఆరోగ్యకరమైన నుచినుండేలు రెడీ. వీటిని నేతిలో ముంచుకుని తింటే రుచికి రుచి, బలానికి బలం.

# శని దేవుడుకి ఇష్టమైన వారు వీరే.. ఈ 3 తేదీల్లో పుట్టిన వారికే సంపద, అదృష్టం..!

జ్యోతిష్య శాస్త్రంలో శని దేవుడికి చాలా ప్రాముఖ్యత ఉంది. నవగ్రహాలలో ఒకరైన శని భగవానుడి పేరు వినగానే చాలామందిలో ఒకరకమైన భయం, ఆందోళన మొదలవుతాయి. ఆయన ప్రభావం వల్ల జీవితంలో కష్టాలు, నష్టాలు, ఆలస్యాలు తప్పవని బలంగా నమ్ముతారు. అయితే, ఇది పూర్తిగా నిజం కాదు. శని దేవుడు కేవలం కష్టాలను ఇచ్చేవాడే కాదు, ఆయన న్యాయ దేవుడు, కర్మ ఫల దాత. మనం చేసే మంచి, చెడు పనులను బట్టి ఫలితాలను ఇస్తాడు. ముఖ్యంగా, కొన్ని ప్రత్యేక తేదీలలో పుట్టిన వారికి శని దేవుడు అపారమైన సంపద, అదృష్టాన్ని ప్రసాదిస్తాడని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. ఆశ్చర్యంగా ఉందా? దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. శని దేవుడు – న్యాయానికి ప్రతీక: ముందుగా మనం శని దేవుడి గురించి ఉన్న అపోహలను తొలగించుకోవాలి. ఆయన క్రూరమైన దేవుడు కాదు. ఆయన మన కర్మలను బట్టి, మనం నడిచే మార్గాన్ని బట్టి శుభ లేదా అశుభ ఫలితాలను ఇస్తాడు. క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడే తత్వం, ఓర్పు వంటి గుణాలకు శని దేవుడు అధిపతి. ఎవరైతే ఈ గుణాలను కలిగి ఉంటారో, వారిని శని దేవుడు ఎప్పుడూ పరీక్షిస్తాడు కానీ, అంతిమంగా గొప్ప విజయాలను, స్థిరమైన సంపదను అందిస్తాడు. ఆ 3 అదృష్ట తేదీలు ఏవి? సంఖ్యా శాస్త్రం ప్రకారం, ప్రతి సంఖ్యకు ఒక గ్రహం అధిపతిగా ఉంటుంది. శని దేవుడికి చెందిన సంఖ్య 8 . కాబట్టి, ఏ నెలలోనైనా ఈ తేదీలలో పుట్టిన వ్యక్తులపై శని దేవుడి ప్రత్యేక ప్రభావం ఉంటుందని నమ్మకం. 8వ తేదీన పుట్టిన వారు సహజంగానే శని గ్రహ ప్రభావంతో ఉంటారు. 17వ తేదీలో



పుట్టివారికి శనీశ్వరుని దయ ఉంటుంది. ఈ తేదీలోని అంకెలను కలిపితే (1 ం 7 = 8) 8 వస్తుంది. కాబట్టి, వీరిపై కూడా శని ప్రభావం ఉంటుంది. 26వ తేదీన జన్మించిన వారికి సంపద, అదృష్టం కలిసి వస్తుంది. ఈ తేదీలోని అంకెలను కలిపితే (2 ం 6 = 8) కూడా 8 వస్తుంది. కనుక, వీరు కూడా శని దేవుడి ఆధిపత్యంలో ఉంటారు. %ూశీషవతీవస దీఎ ాా=జూ% : వెంటాడుతున్న పోలీస్ కేసులు... పోలీస్ స్టేషన్ల చుట్టూ నేతలు ఎ %ాాఅవఅఅసఋ ఎవశ్రీబస్త్రబ% 5 5 శని దేవుడి ఆశీస్సులు ఎలా ఉంటాయి? ఈ మూడు తేదీలలో (8, 17, 26) పుట్టిన వ్యక్తులు సాధారణంగా చాలా కష్టపడి పనిచేసే తత్వం, బలమైన సంకల్పం, గొప్ప ఆత్మవిశ్వాసం కలిగి ఉంటారు. వారి జీవితంలో ఆరంభంలో కొన్ని కష్టాలు, ఆటంకాలు ఎదురైనా, వారు తమ పట్టుదల, క్రమశిక్షణతో వాటన్నింటినీ అధిగమిస్తారు. శని దేవుడు వీరి కృషిని గుర్తిస్తాడు. జీవితంలో ఆలస్యంగా అయినా సరే, వీరికి స్థిరమైన సంపదను, సమాజంలో గౌరవాన్ని, వృత్తిలో ఉన్నత స్థానాన్ని ప్రసాదిస్తాడు. వీరు సాధారణంగా రియల్ ఎస్టేట్, నిర్మాణం, ఇనుము, చమురు, న్యాయవాద వృత్తి, రాజకీయాలు వంటి రంగాలలో రాణిస్తారు. ఈ మూడు తేదీల్లో జన్మించిన వారికి సహజంగానే నాయకత్వ లక్షణాలు ఉంటాయి. బాధ్యతలను స్వీకరించడానికి వెనుకాడరు. వీరిలో దాగి ఉన్న శక్తిని శని దేవుడు సరైన సమయంలో బయటకు తీసుకొస్తాడు. కాలక్రమేణా, వీరు జీవితం యొక్క లోతైన అర్థాన్ని గ్రహించి, ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపుతారు. ధర్మ మార్గంలో నడిచేవారికి శని దేవుడి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుంది. శని న్యాయ దేవుడు కాబట్టి, ఈ తేదీలలో పుట్టిన వారు కూడా సాధారణంగా న్యాయాన్ని, నిజాయితీని ఇష్టపడతారు. అన్యాయాన్ని సహించరు. "శుక్రుడి రాశి మార్పుతో ఈ రాశులకు కుబేరుడికే అప్పులిచ్చే స్థాయి వస్తుంది" కాబట్టి, శని దేవుడంటే కేవలం భయపడాల్సిన అవసరం లేదు. ఆయన ఒక గురువు లాంటివాడు. మనల్ని పరీక్షిస్తాడు, మనలోని చెడును తొలగించి, మంచి మార్గంలో నడిపిస్తాడు. ముఖ్యంగా 8, 17, 26 తేదీలలో పుట్టిన వారికి, వారి కర్మలు మంచివైతే, శని దేవుడు ఒక వరం లాంటివాడు. వారి జీవితంలో కష్టాలు వచ్చినా, అవి వారిని మరింత శక్తివంతులుగా మార్చడానికే అని గ్రహించాలి. సరైన మార్గంలో నడుస్తూ, కష్టపడి పనిచేస్తూ, ధర్మాన్ని పాటిస్తే, శని దేవుడి అనుగ్రహంతో సంపద, విజయం, అదృష్టం తప్పక వరిస్తాయి. శని దేవుడిని భయంతో కాకుండా భక్తితో, గౌరవంతో ఆరాధించడం మంచిది.

# బావిలో కప్ప



బావిలో కప్పకు బావియే లోకము!
అన్ని తెలుసనుకొను అదే అవివేకము!!

వెలుపలే మున్నదో తెలియనే తెలియదు!
తెలుసుకోవాలనుజి తెలివి అసలుండదు!!

పాత పద్ధతులను పాతరేయవలెను!
నూతనత్వమునకుజి ఊతమీయవలెను!!
బావిలో కప్పగ బతకొద్దు మీరూ!
భావిలో గొప్పగ భాసిల్లుతారూ!!

# మల్లంపేటలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజవర్గం రౌతులపూడి మండలం మల్లంపేటలో చలనచిత్ర దర్శకుడు రెడ్డి నారాయణమూర్తి కుటుంబ సభ్యులు నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామ, లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన శుక్రవారం ఉదయం 9 గంటలకు జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు రెడ్డి బుల్లబ్బాయి, రెడ్డి రామకృష్ణ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు హాజరు అయ్యారు. స్వామిని దర్శించుకుని అనంతరం ధ్వజస్తంభ స్థాపన హోమం కార్యక్రమాల్లో పాల్గొని వేద పండితుల ఆశీస్సులు తీసుకొన్నారు. జ్యోతుల శ్రీనివాసు వెంట జిల్లా టెలికమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, దుర్గాడ జిల్లా ప్రజా పరిషత్తు హైస్కూల్ చైర్మన్ శాఖా నాగేశ్వరరావు టనాగుఊ, మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, మొగిలి శ్రీను, కాపారపు వెంకటరమణ, మేడిబోయిన శ్రీను, కొప్పుల చక్రధర్, మంతిన గణేష్, కోలా నాని, సఖినాల లచ్చబాబు ఉన్నారు.






## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్సీ కె నాగబాబు





**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని కోకిలవాణి హాస్పిటల్ రోడ్ లో సీఎస్ఆర్ నిధులు రూ.88.98 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం గౌరవ శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు.. శాసనమండలి ప్రభుత్వం విప్ శ్రీ హరిప్రసాద్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ జీ.బిందు మాధవ్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిలోని వివిధ సౌకర్యాలను వార్డులను ఎమ్మెల్సీ నాగబాబు పరిశీలించారు. వైద్యాధికారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిఠాపురం ప్రాంతం అభివృద్ధి అథారిటీ (పాడా) ప్రాజెక్ట్ అధికారి చైత్రవర్షిణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జె. నరసింహ నాయక్, పిఠాపురం నియోజకవర్గం ఇతర ప్రజాప్రతినిధులు, గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగర మురికివాడల్లో స్మార్ట్‌గా చేరుతున్న చెత్త

## పట్టించుకోని పారిశుద్ధ్య వ్యవస్థ : పౌరసంక్షేమ సంఘం



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గత పది నెలలుగా కాకినాడ మురికి వాడల్లో మహా చెత్తలు పేరుకుపోతున్నాయి. అవుట్ లెట్ మేజర్ డ్రైన్స్ నిర్వహణ పూర్తిగా గాడి తప్పింది. పారిశుద్ధ్య వ్యవస్థ ఎక్కడా కనిపించడం లేదు. పౌర సంక్షేమ సంఘం ఈ అంశంపై నగరంలోని మురికి వాడలను సందర్శించింది. అక్కడి ప్రజల ఇబ్బందులు తెలుసు కుంది. మేజర్ కాలువల్లో వ్యర్థాలతో ప్లాస్టిక్ బాటిల్స్ కవర్లు మున్నగు వాటితో పేరుకు పోయి పురుగు లు ఇండ్లల్లోకి వస్తున్న విషయాన్ని తెలుసు కున్నారు. నగరంలోని సంజయ్ నగర్ దుమ్ములపేట బ్యాంక్ పేట అవుట్ లెట్ డ్రెయిన్లు రామకృష్ణారావు పేట మెయిన్ రోడ్ డ్రైన్ మెజిస్టిక్ కవర్ డ్రైన్ వీధి చీడీలపోర ప్రభుత్వాసుపత్రి వార్ఫ్ రోడ్ ఆర్ అండ్ బి క్రాస్ కల్వర్టులు పెద్ద మార్కెట్ కొత్త పేట మసీదు నరసింహం రోడ్ మహాలక్ష్మి నగర్ అన్నమ్మట్యాంక్ పార్కు అచ్యుతాపురం రైల్వే గేట్ రేచర్ల పేట రైల్వే డ్రైన్ కాలువల్లో విపరీతంగా పూడికలు పేరుకుపోయినప్పటికీ మూడు నెలలుగా వీటి జోలికి



వెళ్ళడం లేదన్నారు. వేసవి ఎండల్లో కురిసే వర్షాలకు మురికి వాడలు ముంపుకు గరవుతాయన్నారు.



ప్రజారోగ్య విభాగం సమీక్ష లేకుండా జరుగుతున్న నిర్వహణ తీరు లోపభూయిష్టక రంగా వుందన్నారు. మురికివాడల్లో ప్రజారోగ్యం బాగుండాలంటే తక్షణమే మేజర్ డ్రైన్స్ అవుట్ లెట్ మార్గాలు రోజు వారీ క్లీనింగ్ చేసి చెత్తలు వ్యర్థాలు తొలగించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు డిమాండ్ చేశారు. నగరంలోని వంద మురికివాడల్లోను రోజువారీగా చెత్తలు తీసుకువెళ్లడం.. కాలువల క్లీనింగ్ జరగడం లేదన్నారు.

## పశువుల తాగునీటి కోసం

# తొట్టెల నిర్మాణానికి శ్రీకారం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వేసవి కాలంలో జీవుల తాగు నీటి, సాగు నీటి ఎద్దడి నివారణపై దృష్టి సారించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు పంచ ప్రాధాన్యాల పనులను చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. కూలీలకు పెద్ద ఎత్తున పనులను చెప్పడం ద్వారా ఉపాధి కల్పించటంతో పాటు జల వనరుల సంరక్షణ పనులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేశాయి. వేసవిలో సేద్యపు నీటి కుంటల తవ్వకం, చెరువుల పునరుద్ధరణ ద్వారా రానున్న వర్షా కాలంలో వాన నీటిని ఒడిసిపట్టి భూగర్భజల మట్టం పెరగటానికి చర్యలు చేపడుతున్నారు. పంట కాలువలు బాగు చేయటం ద్వారా చివరి ఆయకట్టుకు సాగు నీరు సకాలంలో అందేలా చూడ నున్నారు. వేసవిలో తాగు నీటి కోసం పశు వులు, గొర్రెలు, మేకలు, పక్షులు, ఇతర మూగ జీవాలు ఇబ్బంది పడకుండా నీటి తొట్టెలను నిర్మించాలని నిర్ణయించారు. ఈ పంచ ప్రాధాన్యాల్లో భాగంగా పశువులకు నీటి తొట్టెల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఒక్కో మండలానికి 20 నుంచి 30 నీటి తొట్టెల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నుంచి నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం




నిర్ణయించింది. ఒక్కో తొట్టె నిర్మాణ వ్యయాన్ని రూ. 33,000 గా ఖరారు చేశారు. నీటి వసతి ఉన్న సామాజిక ప్రదేశాలను గుర్తించి ఈ నీటి తొట్టెలను నిర్మించ నున్నారు. పది రోజుల్లో వీటి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలానికి మొత్తం 40 నీటి తొట్టెల నిర్మాణానికి నిధులు మంజూరుకు మండల ఉపాధి హామీ పథకం బృందం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతానికి మండల కేంద్రం శంఖవరంనకు నాలుగు నీటి తొట్టెలు మంజూరు అయ్యాయి. ఈ నాలుగింట ఒక దాని నిర్మాణానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. స్థానిక ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యవసాయశాఖ ప్రయోగశాల కార్యాలయం ఎదురుగా ఉన్న స్మశాన వాటిక ప్రాంతంలో ఒక తొట్టె నిర్మాణానికి సర్పంచ్ బందిలి గన్నియ్యమ్మ టెంకాయను కొట్టి పనులను ప్రారంభించారు. వరుసగా ఉప సర్పంచ్ చింతంనీడి కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఏపిడి. జగదాంబ, ఉపాధిహామీ పథకం ఏపీఓ. ఎన్.వి.వి.ఎస్. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కూసిరెడ్డి అప్పలరాజు, తెలుగు దేశం పార్టీ నాయకులు పర్వత సురేష్ టెంకాయలను కొట్టారు. అనంతరం డ్వామా ఏపిడి. జగదాంబ మాట్లాడుతూ ... ఒక్కో మండలానికి 20–30 పశు, పక్షుల తాగునీటి తొట్టెలు మంజూరు కానున్నాయని వెల్లడించారు. ఉపాధి హామీ పథకం కూలీలకు ఒక్కొక్కరికి రూ. 307 చొప్పున దినసరి వేతనం చెల్లిస్తున్నామన్నారు. వేసవి వేడి నుండి రక్షణకు అవసరమైన అన్ని స్వీయ రక్షణ చర్యలను కూలీలు అవలంబించాలని, ముఖ్యంగా పని సమయంలో తలకు విధిగా తలపాగాలను ధరించాలని డ్వామా ఏపిడి.జగదాంబ సూచించారు.

# మరో అరుదైన పురస్కారం దక్కించుకున్న చిరంజీవి అభి


## రసమయి సాహిత్య సంస్కృతిక సంస్థ వారిచే...

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఉత్తరాది నుండి దక్షిణాది వరకు కూచిపూడి నృత్యంలో అనేక అవార్డులను, పురాష్కారాలను తన సొంతం చేసుకున్న శ్రీ శివ సాయి కూచిపూడి నృత్య కళా క్షేత్రం విద్యార్థి చిరంజీవి సి హెచ్ "అభి" రసమయి సాహిత్య సంస్కృతిక సంస్థ వారిచే హైదరాబాద్ చిక్కడపల్లి లోగల శ్రీ త్యాగరాయ గాన సభలో బాలల ఉగాది పురష్కారాన్ని దక్కించుకున్న చిరంజీవి" అభి "ని పలువురు అభినందించారు. కళలకు ,కూచిపూడి సంప్రదాయక నృత్యనికి చారిత్రాత్మకంగా,సాహితీ నగరంగా ఎనలేని ప్రసిద్ధి చెందిన రాజమంద్రి నుండి శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం నిర్వహికురాలు,కళా తపస్వి శ్రీమతి తణుకు సాయి మాదవి సారథ్యంలో తన ప్రస్థానాన్ని మొదలు పెట్టిన " అభి " అంచెలంచెలుగా భారతదేశ నలుమూలల తన ప్రతిభను చాటుకుంటు పెద్దల మన్ననలు పొందటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని చిరంజీవి " అభి " తల్లిదండ్రులు వెంకట్, భవానీలు వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ



సందర్భంగా అభి ని ఇంత గొప్పగా తీర్చి దిద్దిన సాయి మాదవి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురష్కారం విశ్రాంత ఇన్ కంట్యాక్స్ చీఫ్ కమిషనర్ ఎమ్. శరసింహాప్ప, విశ్రాంత గనులు , భూగర్భ డైరక్టర్ డా.వి డి రాజగోపాల్,రసమయి సంస్థ అధ్యక్షులు డా. ఎమ్ కె రాము , మోలుగు శ్రీనివాసులు,ఆంధ్రప్రదేశ్ కళా రత్న అవార్డు గ్రహీత శ్రీమతి ఎమ్ కె ఆర్ ఆశాలత వార్ల చేతులు మీదుగా అందుకుంటున్నందుకు చిరంజీవి అభి ఆనందాన్ని వ్యక్తం చేసింది . అనేకమంది పెద్దలు , సాహితి వేత్తలు , ప్రముఖులు "అభి" ని ఆశీర్వదించారు ." అభి "పేరు సాహితీ ప్రియుల కళల్లోను, కూచిపూడి నృత్యం లోను గుర్తుండిపోయే విధంగా లికించబడుతుందని పెద్దలు కితాబులు ఇచ్చారు. చిరంజీవి "అభి" రాజమంద్రి పేరు ప్రతిష్టలను ఖండాంతరాలుగా నిలపటం ఖాయమని ,అభి క్రమశిక్షణ కూచిపూడి నృత్య శిక్షణలో ఎంతో ప్రాముఖ్యతను చాటుకుంటుంది.హిందూ ధర్మంలో మూల విరాట్ కు ప్రధాన దైవ సేవ వంటిది కూచిపూడి నృత్యం . మరొక్కసారి " అభి " అరుదైన పురాష్కారాన్ని హైదరాబాద్ లో పొందినందుకు చిరంజీవి" అభి "ను స్ఫూర్తిగా తీసుకుని గర్విస్తున్నాము.అభి గురువులు సాయి మాదవి వారికి,అభి ని ప్రోత్సహిస్తున్న చిరంజీవి తల్లిదండ్రులు వెంకట్ ,భవానీలకు మా సంస్థల తరుపున సంయుక్తంగా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాము.

# స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు కృషి




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో వెనకబడిన తరగతుల వర్గాలకు స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కోరారు. జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సంస్థ ద్వారా బిసి, ఇడబ్ల్యుఎస్, కాపు కార్పొరేషన్ల కింద రుణాలు మంజూరుపై శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ బిసి కార్పొరేషన్, జిల్లా పరిషత్, బ్యాంకు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. వెనకబడిన తరగతుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా స్వయం ఉపాధి పథకాల మంజూరుకు బ్యాంకర్లు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు సంబంధించి గత మార్చి నెల 10నుంచి 25వ తేదీ వరకు లబ్ధిదారుల నుంచి సుమారు 57 వేలు దరఖాస్తులు అందినట్లు తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపులు, ఎంఎస్ఎంఈ గ్రూపులకు, మేదర, కుమ్మరి, శాలివాహన వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11న జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా రుణాలు మంజూరు ప్రక్రియను ప్రారంభించనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా వివిధ మండలాల ఎంపిడిఒ, మున్సిపాలిటీల కమిషనర్ల లాగిన్‌ల నుంచి బ్యాంకర్లకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, రుణాలు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జె.వెంకటరావు, బిసి కార్పొరేషన్ ఇడి ఎ.శ్రీనివాసరావు, జెడ్పి సిఇఒ లక్ష్మణరావు, డిసిసిబి ఇఇఒ ఆర్‌వి.నరసింహారావు, ఎల్‌డిఎం సిహెచ్ఎస్ఎస్‌వి. ప్రసాద్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికుల

# కుటుంబాల వారికి ఉద్యోగం ఇవ్వాలి

## మున్సిపల్ కార్మికుల ధర్నా.. ఆప్కాస్ పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 60సంవత్సరాలు నిండిన ఆప్కాస్ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను విధులలోకి రావద్దని తీసుకొచ్చిన జీవో నెంబర్ 15 రద్దు చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గంటపాటు ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు ఎవరైనా మరణించిన రిటైర్ అయిన వారి కుటుంబీకులకే ఉద్యోగాలు సాంప్రదాయ పద్ధతిలో ఇచ్చేవారని నేడు కూటమి ప్రభుత్వం దీనిపై క్లారిటీ ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. రాజమండ్రి మున్సిపాలిటీలో 20 మంది కార్మికుల పైగా రేపటి నుంచి వీధిలోకి రావద్దని అకస్మాత్తుగా చెప్పడం దారుణం అన్నారు. ఏసీ ల్లో కూర్చునే వారికి 62 సంవత్సరాలు పెంచి రోడ్డుమీద కష్టపడి నానా చాకిరి చేస్తూ బతుకు ఈడుస్తున్న మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను మాత్రం 60 సంవత్సరాలకే కుదించడం




అన్యాయం అన్నారు. మున్సిపల్ కార్మికులకు కూడా 62 సంవత్సరాలు సర్వీస్ పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలలో హామీలు ఇచ్చిన విధముగా మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని. వారి జీవితాల్లో వెలుగు నింపాలని మధు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు కూడా గ్రాడ్యుటి ఇవ్వాలని. ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సంగిరెడ్డి రమణ, ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు , రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.దుర్గమ్మ, ఉపాధ్యక్షులు బంగారు గిరి, అల్లం బాలు, గూడుపు వెంకటగిరి బాబు, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నంది అవార్డుఉత్సవాలలో ఆదిత్య ఎన్.ఎస్. ఎస్.వాలంటీర్ల సేవలు!



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల కు చెందిన ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 40 మంది ఎ.కె.సి రోటరీ హాల్లో జరిగిన నంది అవార్డు ఉత్సవాలలో విశేష సేవలు చేశారు.ఈ కార్యక్రమ నిర్వహణ లో ఫిలాంత్రపిక్ సొసైటీ ,పాన్ ఇండియా లిమిటెడ్ , డాక్టర్ అద్దంకి రాజా, ఎన్.ఎస్.ఎస్.పి.ఓ డాక్టర్ జి. వి.ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో విశేష సేవలు అందించినందుకు డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావును స్టేట్ టూరిజం మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్,గజల్ శ్రీనివాసు తదితరులు శాలువా కప్పి,జ్ఞాపికతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి.వి.ఎస్.ను డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ సి .హెచ్.ఫణికుమార్ ,ఎస్. కె. ఎన్ రెహమాన్, డాక్టర్ బి హెచ్ .వి. రమాదేవి తదితర ఆదిత్య కళాశాలల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తమ అభినందనలు తెలియజేశారు.





## కూటమి నాయకులను రోడ్లపై నిలదీయడం ఖాయం

### కార్యకర్తలు ప్రజా పోరుకు సిద్ధం కండి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకున్న కూటమి నాయకులను ప్రజలు తొందరలోనే కాలర్ పట్టుకొని రోడ్లపై నిలదీయడం ఖాయమని వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. శుక్రవారం కోరుకొండలో అడపా కనకరాజు స్వగృహంలో "నా కార్యకర్తలు–నా కుటుంబం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను రాజా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకులు చేసిన వాగ్దానాలు అవాస్తవమని ప్రజల గ్రహించారని, వాస్తవానికి గుర్తు ఎరిగిన ప్రజలు కూటమి నాయకులను నిలదీయడానికి సిద్ధంగా ఉన్నరన్నారు. గెలుపు ఓటమిలు ఏ పార్టీకైనా సర్వసాధారణమని, అధికారం లేకున్నా ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతామన్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న సూపర్ సిక్స్ పథకాలు వాగ్దానాలకే పరిమితమయ్యే అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీ ప్రకారం సకాలంలో అన్ని పథకాలు ప్రజలకు అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైసిపి కార్యకర్తలు ఆందోళన చెందొద్దని, తమకు ఏ సమస్య వచ్చినా జక్కంపూడి కుటుంబం, పార్టీ వెన్నుదనగా నిలుస్తుందన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమే ప్రజా పోరుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు అడపా కనకరాజు, జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, గణేశుల పోశయ్య, బొరుసు బద్రి, తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, నీరుకొండ బాబ్జి, బొండాడ చందు, నేతుల చిన్ని, పసుపులేటి బుల్లియ్య నాయుడు, కాలచర్ల శివాజీ, శ్రీరంగం శ్రీను, కటకం బాబ్జి,అడపా బాబి తదితరులు పాల్గొన్నారు.

## ఆదుకున్న 100 కాల్

### సమయానికి స్పందించి ప్రాణము నిలిపిన అనపర్తి పోలీస్



**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్ :** అనారోగ్య సమస్యలను తట్టు కోలేక అనపర్తి గ్రామానికి చెందిన సత్తి రామారెడ్డి అనే వృద్ధుడు అనపర్తి ధరణికోట శివాలయం వద్ద ఎర్ర కాలువ రేవులో దిగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.వృద్ధుడు మునుగుతూ తేలుతూ కాలువలో కొట్టుకుపోతుండగా కెనాల్ రోడ్డుపై వెళ్తున్న కొందరు స్పందించి 100 కాల్ చేశారు. కాల్ సెంటర్ వారు వెనువెంటనే స్పందించి అనపర్తి పోలీసులకు సమాచారం అందించడంతో సమాచారం అందుకున్న అనపర్తి పోలీస్ స్టేషన్ రైటర్ శంకర్ సదురు సమాచారాన్ని ఎస్సై శ్రీను నాయక్ కు తెలియపరచి వెంటనే కాలువలో కొట్టుకుపోతున్న వ్యక్తిని ఇటికల భట్టిలో పనిచేస్తున్న వారి సహకారంతో స్టేషన్ రైటర్ శంకర్, అనపర్తి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ బయటికి తీసి కాపాడి సపరియలు చేసి బట్టలు తొడగించి 108 అంబులెన్స్ లో గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపించి ప్రతిమ చికిత్స చేయించినారు,ఎస్ఐ శ్రీను నాయక్,స్టేషన్ రైటర్ శంకర్, 108 సిబ్బందికి సమాచారం అందించి వెనువెంటనే కాలువ వెంబడి వృద్ధుడు కొట్టుకుపోతున్న ప్రాంతానికి చేరుకొని అతడిని ఒడ్డుకు చేర్చి ప్రాణాలు నిలిపారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది వృద్ధుడికి ప్రథమ చికిత్స అందించి అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించడంతో వృద్ధుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. 100 కాల్ అందుకోగానే స్పందించిన సిబ్బందిని వెనువెంటనే స్పందించిన ఎస్సై శ్రీను నాయక్ రైటర్ శంకర్ లను మరియు బట్టిలో పనిచేస్తున్న కార్మికులును పలువురు అభినందించారు.

# నాగాంజలి మరణం బాధాకరం

### ఆమె ఆఖరి కోరిక ప్రకారం దీపక్ కి కఠిన శిక్ష పడాలి.. ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

### హాస్పటల్ యాజమాన్యం కూడా సాయం అందించాలి

### నిందితుడి నుంచి ఆర్థిక సహాయం ఇవ్వడంకంటే దుర్మార్గం మరొకటి ఉండదు

### న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం : మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నాగాంజలి మరణం అత్యంత బాధాకరమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. ఆమె మరణవార్త తెలుసుకుని పోస్ట్ మార్టం చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగాంజలి కుటంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితురాలు సూసైడ్ నోట్ లో ఏం కోరుకుందో దానిపై తల్లిదండ్రులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. దీపక్ కి కఠినాతి కఠిన శిక్ష పడాలని నాగాంజలి కోరుకుందని, అది నెరేవేరే విధంగా చర్యలు తీసుకోవాలని భరత్ డిమాండ్ చేసారు. దీపక్ లాంటి కీచకులకు తగిన శిక్ష విధించడం ద్వారా ఇలాంటి ఘటనలు జరక్కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నాగాంజలి కుటుంబాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం , కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు ఆసుపత్రి యాజమాన్యం కూడా సాయం అందించాలని భరత్ డిమాండ్ చేసారు. తానేదో రాజకీయం చేస్తున్నట్లు కొందరు పేర్కొనడం తగదని భరత్ పేర్కొన్నారు. ఆరోజు విద్యార్థులు ధర్నా చేస్తునన్నపుడు తెలుసుకుని వెళ్లానని ఆయన అన్నారు. తానె స్వయంగా ఇంజక్షన్ చేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందా , ఎవరైనా ఇంజక్షన్ చేసారా అనే అనుమానాస్పద ఘటన నేపథ్యంలో ఆ అమ్మాయికి తగిన న్యాయం జరిగేవరకు అండగా ఉండాలని భావించామని భరత్ పేర్కొన్నారు. అపుడే విషయం బయటకు వచ్చిందని, లేకుంటే ఆరోజు సాయంత్రమే చక్కబెట్టేసి ఉండేవారని ఆయన అన్నారు. ఎందుకంటే విషయం బయటకు వచ్చాకే దీపక్ పై కఠిన సెక్షన్లు పెట్టారన్నారు. పోలీసు శాఖను మమేకం చేస్తూ, గతంలోతాము దిశ యాప్ తీసుకొచ్చామని భరత్ గుర్తుచేశారు. ఇప్పుడు శక్తి యాప్ తెచ్చి ఉపయోగం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అసలు ఈ ఘటనపై హోం మంత్రి కూడా స్పందించకపోవడం, కనీసం ఒక ట్వీట్ కూడా చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు. దీన్నిబట్టి కూటమి ప్రభుత్వం ఆడపిల్లలకు ఇచ్చే గౌరవం ఈమాదిరిగా ఉందో అర్థం అవుతోందని భరత్ అన్నారు. ఆర్థిక సాయం చేస్తున్నట్లు ఎవరివరో చెప్పడం వింతగా ఉందన్నారు. అలా ఇచ్చే సాయం ఎక్కడ నుంచి ఇస్తున్నారో చెప్పాలని భరత్ డిమాండ్ చేసారు. ఒకవేళ నిందితుడు నుంచి ఆర్థిక సహాయం బాధితురాలికి ఇస్తున్నారంటే, అంతకంటే దుర్మార్గం ఏమీ ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. బాధితురాలి తల్లిదండ్రులు కూడా ఆలోచించుకోవాలన్నారు.

### పార్టీలకతీతంగా ఘనంగా జక్కంపూడి గణేష్

## పుట్టినరోజు వేడుకలు

### జీవ కారుణ్య సంఘంలో వృద్దులకు చీరలు,భోజనాలు అందజేత యానాపు పరశు రామ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు జక్కంపూడి గణేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాజమహేంద్రవరం జీవ కారుణ్య సంఘంలో యానాపు పరశు రామ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్దులకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. వృద్దులకు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా యానాపు పరశురామ్, మంచు ప్రవీణ్ మాట్లాడుతూ యువనేత జక్కంపూడి గణేష్ పుట్టిన రోజు వేడుకలు ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా జక్కంపూడి గణేష్ జన్మదిన వేడుకలు నిర్వహించామన్నారు. జక్కంపూడి గణేష్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరశురాం ఫ్రెండ్ సర్కిల్ నాయకులు రోషన్, ప్రవీణ్, రవి కుమార్, క్రాంతి, నజీర్ ఫ్రెండ్ సర్కిల్ కొంతమూరు ప్రసన్న, శేఖర్, సతీష్ , సంజు, బాలు, దీపు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభం అయిన అమరావతి చిత్రకళ ప్రదర్శన

### చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఆలోచనలోనే ఇక్కడ అమరావతి చిత్ర కళా ప్రదర్శనల్ని ఏర్పాటు

### రాష్ట్రంలో కళలకు, కళాకారులకి పూర్వ వైభవం.. డిప్యూటీ స్పీకర్ కె. రఘు రామకృష్ణంరాజు

### పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్.. స్టాల్ల్ ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కళకు పూర్వ వైభవం వస్తుందన్న విశ్వాసం ఈ వేడుకల నిర్వహించడం ద్వారా తేటతెల్లం అయిందని శాసన సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు,రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందులఅన్నారు. శుక్రవారం స్థానిక సెంట్రల్ జైలు ప్రధాన రహదారి మార్గంలో ఏర్పాటు చేసిన అమరావతి చిత్రకళ ప్రదర్శన ను అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ, చిత్ర కళా ప్రదర్శనల్ని వీక్షించేందుకు వొచ్చిన ఇక్కడ అందరూ నవ్వు తూనే వున్నరు. రాష్ట్రంలో కళలకి, కళాకారులకి పూర్వ వైభవం ఖచ్చితంగా వస్తుందని పేర్కొన్నారు. కళలకి పుట్టినిల్లు అయిన రాజమహేంద్రవరంలో ఈ ప్రదర్శన నిర్వహించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రతిపాదన, అందుకు అనుగుణంగా ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఏర్పాటు చేసిన విధానం అభినందనీయం అన్నారు. అమరావతి చిత్ర కళా ప్రదర్శనల్ని ఎంతో స్పూర్తి వంతమైన విధానంలో ఏర్పాట్లు చేసిన తేజస్విని ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందనన్నారు. ఈ ప్రదర్శన చూడడం తొ పాటు కళలని, కళాకారులని ప్రోత్సహిస్తూ వాటిని కొనుగోలు చేయాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళ ప్రదర్శనలకు .అమరావతి పేరు పెట్టారు కదా అమరావతి లో పెడితే బాగుంటుంది అని నేను సూచిస్తే, రాష్ట్ర సాంస్కృతిక రాజధాని లో పెట్టడం సముచితం అని మంత్రి దుర్గేష్ సూచించడం జరిగిందన్నారు. రాజమండ్రీ సెంట్రల్ జైలు రోడ్ లో చాలా చెట్లు ఉన్నాయి..చాలా బాగుంది...ఇక్కడ చెట్లు బాగా పెరిగాయి.. ఈ చెట్లు నీ వదిలేసిన%శీ%దుకు గత ముఖ్య మంత్రి కి కూడా మెచ్చుకోవాలి అంటూ ఉప సభాపతి చలోక్తి విసరడంతో కార్యక్రమంలో నవ్వులు విరబూసాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, దేశం లోనే విజన్ ఉన్న ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల ఆలోచనలో ఇక్కడ అమరావతి చిత్ర కళా ప్రదర్శనల్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళలనీ ప్రోత్సహిస్తూ కళాకారులకి పూర్వ వైభవం తీసుకుని వొచ్చేందుకు చిత్త శుద్ధి కలిగి ఉందన్నారు. ..ఇక్కడ కు అనేక మంది కళాకారులు వచ్చారు...ఆర్టిస్ట్ లకు పెట్టినవి చూసి, వారి ప్రతిభను గుర్తించాలని, వాటిని కొని కళాకారులకి చేయూత ఇవ్వలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనవలసి ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు పురంధేశ్వరి అనివార్య కారణాలు,





ఇతర కార్యక్రమాల వలన రాలేక పోయారన్నారు. రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఒక మంచి అధికారి అని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తు, రాష్ట్ర పర్యటక శాఖ అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. చైర్ పర్సన్ తెజేస్వి అధ్వర్యంలో ఇంత చక్కటి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ , కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతం అంటే గుర్తుకు వచ్చేలా .. కళలకి కణాచికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్నీ తీర్చి దిద్దేలా అడుగులు వేయడం జరుగుతోందనీ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణ లు మాట్లాడుతూ, రాజమండ్రి నగరంలో ఇటువంటి కార్యక్రమాన్నీ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం కు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అమరావతి అనే పేరు లోనే వైబ్రేషన్ వుందన్నారు. నిజం జీవితం లో మన రఘు రామ కృష రాజు గారు ఒక అల్లూరి సీతారామ రాజు వంటి పాత్ర పోషించడం చూడమన్నారు. గత ప్రభుత్వం హయంలో కళకి ప్రాధాన్యత ఇవ్వడం అటుంచి, ఇటువంటి కార్యక్రమాలు ఒక్కటి నిర్వహించలేదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైను, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి మల్లికార్జునరావు, పలువురు కళాకారులు అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## మెయిన్స్ పరీక్షల తేదీని ప్రకటించాలి
## కడప కలెక్టరేట్ ఎదుట కానిస్టేబుల్ అభ్యర్థుల నిరసన




**కడప,**

మెయిన్స్ పరీక్షల తేదీ ప్రకటించాలని కోరుతూ కడప మహావీర్ సర్కిల్ నుంచి కానిస్టేబుల్ అభ్యర్థులు ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ మాట్లాడుతూ కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించకుండా టిడిపి కూటమి ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని, పరీక్షల తేదీని ప్రకటించకుంటే నిరుద్యోగుల పక్షాన చలో విజయవాడకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం అభ్యర్థులకు అరచేయిలో వైకుంఠం చూపిస్తుందని విమర్శించారు. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఇంతవరకు కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహించి పోస్టులు భర్తీ చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో కోర్టు కేసులు క్లియర్ చేసి పోస్టులు భర్తీ చేస్తామని యువగళంలో లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలవుతున్న ఇంతవరకు అతీగతీ లేదన్నారు. తక్షణమే సుప్రీం కోర్టులో ఉన్న కేసులు పరిష్కరించి పాత పద్ధతిలో రిజర్వేషన్ నిర్వహించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహులు, నగర కార్యదర్శి విజరు, సహాయ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వంశీ, విద్యుత్ రామకృష్ణ, నిరుద్యోగ అభ్యర్థులు ఉదరు కుమార్, నాగార్జున, అంజి, శేఖర్, సాయి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారికి హార్ట్ సర్జరీ చేయించిన
## హీరో మహేష్ బాబు ఫౌండేషన్

**మామిడికుదురు,**



హీరో మహేష్ బాబు ఆపదలో ఆదుకున్నారు అని చిన్నారి తల్లితండ్రులు హర్షాన్ని వ్యక్తం చేశారు. రూ. 11 లక్షలు విలువైన హార్ట్ సర్జరీ ఉచితంగా చేయించిన సూపర్ స్టార్ మహేష్ టీంకు ధన్యవాదాలు తెలిపారు. ఏపీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మొగలికుదురు కి చెందిన తొమ్మిది నెలల చిన్నారి కూర్మా పూజ్య శ్రీ ఫణీక్ష గుండె సంబధిత అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న మహేష్ బాబు ఫౌండేషన్ టీమ్ మెంబర్ హేమంత్ ప్రిన్స్ ఆద్వర్యంలో చిన్నారి అనారోగ్యం పై వివరాలు సేకరించి మహేష్ బాబు ఫౌండేషన్ టీమ్ కి పంపించారు . ఈ క్రమంలో తాటిపాక మహేష్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ అందరి దఅష్టిని ఆకర్షించింది. తాటిపాక లో " నువ్వు కాపాడిన ప్రాణం స్వామి%ో% నువ్వే మా దేవుడని నువ్వు నమ్మే పని లేదు. మాకు నమ్మించే అక్కర లేదు. ఇది నీ దర్శనం.. ఇది నిదర్శనం " అంటూ ఖలేజా సినిమాలోని ఓ డైలాగ్ తో వినూత్నంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లి తండ్రులు మాట్లాడుతూ %ో% తమ పాపకు హీరో మహేష్ బాబు వెలుగులు నింపారని అన్నారు. మహేష్ బాబు తమ కుమార్తె కి ప్రాణం పోసారని జీవితాంతం మహేష్ బాబు కుటుంబానికి తాము రుణపడి ఉంటామన్నారు. మహేష్ బాబు ఫౌండేషన్ టీం తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని, తమ పాప హార్ట్ సర్జరీ కి అన్నివిధాల సహకరించిన మహేష్ బాబు ఫౌండేషన్ టీమ్ మెంబర్ హేమంత్ ప్రిన్స్ కి, తాటిపాక మహేష్ బాబు ఫ్యాన్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### రోడ్డుపై పారుతున్న మురుగునీరు
## ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**ముద్దనూరు, :** స్థానిక యూనియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై మురుగునీరు పారుతుంది. మేజర్ గ్రామ పంచాయతీ లోని అమ్మవారిశాల వెనుక వీధిలో ఉన్న మురుగు కాల్వలో మురుగునీరు పారేందుకు వీలులేక నిండిపోవడంతో పొంగి పొర్లి రోడ్డు పైకి పారి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో వాహనదారులు, దుకాణదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై నిలిచిన మురుగు నీరు తొలగించాలని దుకాణదారులు, ప్రజలు కోరుతున్నారు.

దుర్వాసన భరించలేకున్నాం. మురుగునీరు తొలగించండి

జలాల్ భాషా, వ్యాపారస్తుడు మురుగు కాల్వలో నీరు పారుతూ రోడ్డుపైకి వచ్చి చేరింది.మూడు రోజులుగా నిలిచిన మురుగునీటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెదజల్లుతున్న దుర్వాసన భరించ లేకున్నాం. మురుగునీరు రోడ్డుపై దుకాణాల ముందు నిలవడంతో వ్యాపారం చేసేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు తొలగించాలి.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**చల్లపల్లి :** పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో స్థిరపడేందుకు మార్గము సుగుమం చేసుకోవాలని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ సురేష్, రోజా దంపతులు సూచించారు. చల్లపల్లి మండల పరిధిలోని పురిటిగడ్డ ఐ వి ఎం ఆధ్వర్యంలో 5వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివే విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన పరీక్ష ప్యాడ్లు, విద్యా సామాగ్రిని గురువారం అందజేశారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థిని విద్యార్థులకు తామెప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐబిఎం ప్రతినిధులు పి రాజేష్, వేములపల్లి విజయ, స్వితిన్, సోఫి తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ లోన్ల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**ఆలమూరు (కోనసీమ),**

వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఐ.రాజు ఆధ్వర్యంలో గురువారం బ్యాంక్ అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు మాట్లాడుతూ ఈ ఇంటర్వ్యూలు రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున 379 మందికి, రెండవ రోజున 378 మందికి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా మొదటి రోజైన గురువారం ఇంటర్వ్యూ పూర్తి చేస్తామన్నారు. అలాగే మిగిలిన వారు శుక్రవారం సంబంధిత దరఖాస్తుతో ఇంటర్వ్యూకి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ మెహర్ ప్రకాష్, కార్యదర్శులు వి.వేణి, సాయి ప్రసాద్, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అందరి సమన్వయంతో నాటుసారా నిర్మూలన
## ఎక్సైజ్ ఏఎస్ అమర్ బాబు



**ఆలమూరు,**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవోదయం 2.0 ద్వారా అందరి సమన్వయంతో పల్లెల్లో నాటు సారా నిర్మూలన సాధ్యమవుతుందని అమలాపురం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్ అమర్ బాబు అన్నారు. ఆలమూరు ఎక్సైజ్ డివిజన్ పరిధిలో మండలంలోని మడికి, చొప్పెల్లలలో గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు ఎక్సైజ్ సిఐ ఐ.డి.నాగేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్సైలు పి.రాంబాబులు, జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశ ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా నాటు సారా వలన కలిగే దుష్ప్రభావాలను వివరించారు. నాటు సారా అమ్మిన తయారుచేసిన రవాణా చేసిన చట్టప్రకారంగా నేరమన్నారు. నాటు సారా తయారీ, విక్రేతలపై పిడి యాక్ట్ ను కూడా ప్రయోగించబడుతుందని హెచ్చరించారు. అలాగే ఆయా ప్రదేశాల్లో నిర్మూలన పోస్టర్ను ఆవిష్కరించి, వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దంగేటి చంద్రకళ బాపనయ్య, ఉండ్రాజుకు మౌనిక చిన్న, సెక్రటరీలు వెంకటరత్నం, వెంకటరెడ్డి, వీఆర్వోలు సత్యనారాయణ వెంకట్, సచివాలయ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### అప్పులబాధ తట్టుకోలేక
## వృద్ధుడు ఆత్మహత్య

**శ్రీకాకుళం,**



పాలకొండ మండలం సింగన్నవలస గ్రామంలో విషాదం నెలకొంది. అప్పుల బాధ తట్టుకోలేక మునుకోటి చిన్నారావు (60) అనే వృద్ధుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్మశానవాటిక అభివృద్ధికి విరాళం



**చల్లపల్లి :** చల్లపల్లిలోని హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి గౌడ సంఘం తరపున సంఘ పెద్దలు సంఘ అధ్యక్షుడు వేముల అర్జునరావు, వేముల శేషగిరిరావు, ఉప్పాల ఏడుకొండలు, జన్ను సాంబయ్య, మార్గాని వెంకటేశ్వరరావు, వేముల వెంకట శివ లక్ష రూపాయల విరాళాన్ని స్వచ్ఛ సుందర చల్లపల్లి సారథి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్ కు గురువారం అందజేశారు.

## క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యల
## పరిష్కారం చేయకపోతే ఈనెల 7 నుండి సమ్మె

**మంగళగిరి,**



కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల ఏడో తేదీ నుండి సమ్మెలోకి వెళతామని క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కే శకుంతలను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజల నుండి వచ్చే వ్యర్థాలను సమీకరించి డంపింగ్ యార్డులకు నిత్యం ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోవడంలేదని విన్నవించారు. స్వచ్ఛ మంగళగిరి అనే ప్రాజెక్టులో వారు కూడా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రెండు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడం లేదని విన్నవించారు. 16 నెలలుగా ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు అమలు చేయడం లేదని, జీవితంలో మాత్రం కట్ చేస్తున్న సౌకర్యాలు అందడం లేదని విన్నవించారు. సకాలంలో జీతాలు వేయకపోవడం లేదని, ఐడి కార్డులు ఇవ్వడం లేదని, ఆప్కాస్ లో చేర్చాలని, ప్రస్తుతం ఇస్తున్న వేతనం 12,500 నుండి 18,500 రూపాయలు వరకు పెంచాలని వినతి పత్రంలో కోరారు. డ్రైవర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటోలు మరమ్మతులు చేయించాలని విన్నవించారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల ఏడో తేదీ నుండి పనులు ఆపివేసి సమ్మెలోకి వెళతామని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వివి జవహర్లాల్, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, క్లాత్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి శివ, ఎం రవి, యూనియన్ నాయకులు ఎం.యోహన్, బి జె శ్రీకాంత్, ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### "వేతనం మూరెడు పని బారెడు"
## వేధింపులు ఆపాలి : కృష్ణవేణి

**మండపేట,**



అంగన్వాడీ లపై యాప్ ల పేరుతో వేధింపులు ఆపాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆమె ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజుకొక యాప్ ప్రభుత్వం పెడుతుందని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా అంగన్వాడీలపై పని భారం పెంచు తున్నారన్నారు. 2జి నెట్వర్క్ ఫోన్ ఇచ్చి 5జి నెట్వర్కునులు చేయాలంటే ఎట్లా సాధ్యమ వుతుందనేది ప్రభుత్వం ఆలోచన చేయకుండా అంగన్వాడీలను తీవ్రమైన పని ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. దీనితో అంగన్వాడీలు అనారోగ్యం పాలవుతున్నారని, ప్రభుత్వం వేధింపులు ఆపాలని రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనం ఇచ్చి, సౌకర్యాలు కల్పిస్తే ఖచ్చితంగా పనిచేస్తారన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు నేడు 2.ఓ వర్షన్ బాల సంజీవని యాప్ లో కొత్త వర్షన్ ను సవరించి ఏప్రిల్ నెల ఒకటో తేదీ నుండి, కంపల్సరీ వర్కర్, హెల్పర్ ఫోటో తీసి, సబ్మిట్ చేసి, ప్రీస్కూల్ పిల్లల ఫోటోలను కూడా ఇన్ టైంలో తీసి, సబ్మిట్ చేయాలని, వారికి సంబంధించిన మెనూలను కూడా ఇన్ టైం లో అటెన్డ్ చేయాలని నిబంధనలు పెట్టారని, దీనిని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడీ యూనియన్లు వ్యతిరేకిస్తున్నాయన్నారు. ప్రస్తుతం ఆఫ్ డే స్కూల్స్ ఉదయం 8 గంటల నుండి 12 గంటల దాకా స్కూల్ నిర్వహణ జరుగుతుందన్నారు. చిన్నారులు ఎనిమిది గంటలకు రావాలంటే ఇబ్బంది పరిస్థితులు ఉన్నాయన్నారు. సంబంధించిన అధికారులు, బాల సంజీవిని 2.0 , వర్షన్లో మార్పులు చేయవలసిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన రైస్, దాల్, ఆయిల్, బాలామఅతము, మిల్క్, ఎగ్స్, సంపూర్ణ పోషణ కిట్స్, సకాలంలో అంగన్వాడీ కేంద్రాలకు చేరడం లేదని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చిన్నారులకు మే నెల అంతా టేక్ హౌమ్ రేషన్ తో వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

## యుటిఎఫ్ సంఘీభావ చెక్కును
## బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు :** ఆలమూరు మండల యూటీఎఫ్ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సిపూడి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ అకాల మరణం పొందిన యూటిఎఫ్ సభ్యులు గొంగడ ఆనందరావు కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు యుటిఎఫ్ మండల శాఖ పక్షాన రూ. 3 లక్షల చెక్కును ఏర్పాటు చేస్తారు. దీంతో యుటిఎఫ్ మండల శాఖ కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావును ఆహ్వానించి, ఆయన చేతుల మీదుగా గురువారం అదే ఉన్నత పాఠశాలలో ఓదార్పు సమావేశం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమానికి యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఇది సామాజిక స్పృహ కలిగి ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి యుటిఎఫ్ ఎనలేని సేవలు చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రజల విపత్కరపరిస్థితులలో సమాజానికి సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని, యూటీఎఫ్ సంఘాన్ని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఇందుకు ముఖ్య అతిథులుగా కూటమి సీనియర్ నేతలు ఈదల సత్తిబాబు, రాయుడు బాబ్జి, దున్నే స్వామి నాయుడు, ఉండమట్ల బాలాజీ, పవన్, తదితరులు హాజరై యుటిఎఫ్ సంఘ సభ్యులను అభినందించి, మరిన్ని సేవా కార్యక్రమాలు మీ సంఘం ద్వారా జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు వైవివి రమణ, పివివిజిఎస్ఎన్ మూర్తి, దాసరి నాగేశ్వరరావు, బొంతు లోకేష్, జ్యోతి బస్సు, బేతనీడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాన్వీ థై థండర్ షో



తాజాగా జాన్వీ థై థండర్ షో హాలి టాపిగ్గా మారింది. అద్భుతమైన సిల్వర్ లైనింగ్ ఫ్రాక్‌లో యువనటి థై అందాలను ప్రదర్శించిన తీరు మతులు చెడగొడుతోంది. అందాలను బోల్డ్ గా ఎలివేట్ చేయడంలో జాన్వీ కపూర్ తర్వాతే. చిట్టి పొట్టి నిక్కర్లు.. బికినీలు.. మోనోకినీలు.. స్విమ్ సూట్లలో చెలరేగడంలో జాన్వీని కొట్టేవాళ్లే లేరు. బీచ్ బికినీ సెలబ్రేషన్స్ తో.. నిరంతరం ఈ బ్యూటీ యువతరంలో హాట్ టాపిక్. కొన్నేళ్లుగా తనదైన అందం, ఆకర్షణ, అద్భుత నట ప్రతిభతో అలరిస్తున్నా, ఫ్యాషన్ సెన్స్ పరంగా అసాధారణ ప్రయోగాలతో జాన్వీ యువతరం హృదయాలను కొల్లగొడుతోంది. సోషల్ మీడియాల్లో కపూర్ గాళ్ అన్ లిమిటెడ్ ట్రీట్ కి యూత్ ఫిదా అవుతోంది. ఇన్ స్టా వేదికగా జాన్వీ ఘాటైన ఫోటోషూట్లతో చెలరేగుతోంది. తాజాగా జాన్వీ థై థండర్ షో హాలి టాపిగ్గా మారింది. అద్భుతమైన సిల్వర్ లైనింగ్ ఫ్రాక్‌లో యువనటి థై అందాలను ప్రదర్శించిన తీరు మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ నుంచి కొన్ని ఫోటోలను యూత్ వైరల్ గా షేర్ చేస్తూ కామెంట్లు చేస్తున్నారు. వాట్సాపుల్లోను ఇవి వైరల్ గా మారుతున్నాయి. కెరీర్ మ్యాటర్ కి వస్తే... జాన్వీ ప్రస్తుతం సౌత్ పై శ్రద్ధ పెడుతోంది. ఇక్కడ ఆరంగేట్రమే ఎన్టీఆర్ లాంటి అగ్ర హీరో సరసన దేవర లాంటి పాన్ ఇండియా హిట్ చిత్రంలో నటించిన జాన్వీ తదుపరి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు దర్శకత్వంలోని 'పెద్ది'( ఆర్.సి 16)లో నటిస్తోంది. ఈ మూవీపైనా భారీ అంచనాలున్నాయి. అటు బాలీవుడ్ లోను జాన్వీ రెండు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. సన్నీ సంస్కారి కి తులి కుమారి, పరమ్ సుందరి అనే చిత్రాలలో నటిస్తోంది.

## కళ్యాణ్ రామ్‌కి పోటీగా మహేష్..!

నందమూరి హీరో కళ్యాణ్ రామ్ ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ సరసన సయి మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కూడా నటించింది. టీజర్ తో మెప్పించిన ఈ సినిమా ఆడియన్స్ కు మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతుందని తెలుస్తుంది. ఇక ఈ




సినిమాను ఏప్రిల్ 18న రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ఎన్టీఆర్ ని తీసుకొస్తున్నారు. ఐతే ఏప్రిల్ 18న కళ్యాణ్ రామ్ సినిమా వస్తుంటే నెక్స్ట్ డే ఏప్రిల్ 19న సూప్ర్ స్టార్ మహేష్ భరత్ అనే నేను సినిమా రీ రిలీజ్ ప్లాన్ చేశారు. సూపర్ స్టార్ మహేష్ కొరటాల శివ కాంబినేషన్ లో వచ్చిన భరత్ అనే నేను సినిమా డీసెంట్ హిట్ సాధించింది. సినిమాలో మహేష్ సీఎంగా తన మార్క్ నటనతో ఆకట్టుకున్నారు. సిస్టెం బాగుంటేనే ప్రజలు కూడా బాగుంటారన్న కాన్సెప్ట్ తో కొరటల శివ కాన్సెప్ట్ అదిరిపోయింది. అప్పటికే శ్రీమంతుడు సినిమాతో మహేష్, కొరటాల శివ కాంబో క్రేజ్ సంపాదించింది. మళ్లీ అదే కాంబోలో వచ్చిన భరత్ అనే నేను కూడా సక్సెస్ అందుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ భామ కియరా అద్వాని హీరోయిన్ గా నటించింది. కళ్యాణ్ రామ్ సినిమాకు పోటీగా మహేష్ సూపర్ హిట్ సినిమా దించడం ఇంట్రెస్టింగ్ గా మారింది. కళ్యాణ్ రామ్ అర్జున్ సన్నాఫ్ వైజయంతితో మహేష్ భరత్ అనే నేను ఫైట్ ఎలా ఉండబోతుందో చూడాలి. ఈసారి నందమూరి ఫ్యాన్స్ కళ్యాణ్ రామ్ సినిమాకు ఫుల్ సపోర్ట్ గా ఉన్నారు. ఎన్ టీ ఆర్ కూడా ఈవెంట్ కి వచ్చి ఫ్యాన్స్ ని ఉత్సాహపరచాలని చూస్తున్నాడు. సో కళ్యాణ్ రామ్ నుంచి వస్తున్న క్రేజీ మూవీగా అర్జున్ సన్నాఫ్ వైజయంతి సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. ఐతే పోటీగా మహేష్ బాబు సినిమా రీ రిలీజ్ అవ్వడం సినిమాపై ఎఫెక్ట్ చూపిస్తుందా లేదా అన్నది చూడాలి. నందమూరి హీరో మాత్రం సినిమాపై సూపర్ కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాడు. ఐతే రీ రిలీజ్ సినిమాతో రిలీజ్ సినిమాకు పోటీ ఏంటని కొందరు అంటున్నా కళ్యాణ్‌రామ్ సినిమాకు భరత్ అనే నేను రీ రిలీజ్ ఇంపాక్ట్ ఎలా ఉంటుందో చూడాలి.

## మెగాస్టార్ కోసం మరో
# హై వోల్టేజ్ కాంబినేషన్?



మెగాస్టార్ చిరంజీవి లైనప్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. వరుసగా యువ దర్శకులతో కొత్త తరహా కథలపై ఫోకస్ పెడుతూ, తన సత్తాను మరోసారి నిరూపించేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా మరో సెన్సేషనల్ అప్‌డేట్ బయటకి వచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ కెవీఎన్ ప్రొడక్షన్స్‌తో చిరంజీవి కలిసి భారీ స్థాయిలో సినిమా చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశం ఉందట. కెవీఎన్ ప్రొడక్షన్స్ ఇప్పటికే కన్నడలో ఇప్పటికే యశ్ తో టాక్సిక్ అనే సినిమాను నిర్మిస్తోంది. అలాగే పలు తెలుగు బిగ్ సినిమాలను కన్నడలో రిలీజ్ చేసిన అనుభవం ఉంది. ఇప్పుడు తొలిసారి తెలుగులో మెగాస్టార్‌తో చేతులు కలపడం విశేషం. ఈ చిత్రానికి సంబంధించి ప్లానింగ్ ఇప్పటికే మొదలైందని సమాచారం. అలాగే చిరంజీవి నటిస్తున్న 'చిరు ఓదెల' ప్రాజెక్ట్ పూర్తైన వెంటనే ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందని టాక్. ఆ టైమ్ లో ఏం చేయాలో తెలియలేదు ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి దర్శకుడిని ఇంకా ఖరారు చేయలేదు. అయితే అగ్రశ్రేణి దర్శకులతో చర్చలు జరుగుతున్నాయని సినీ వర్గాల సమాచారం. కథ సిద్ధంగా ఉన్నప్పటికీ, చిరు ఇమేజ్‌కు తగిన విధంగా, కొత్తగా, వినోదాత్మకంగా ఉండేలా డైరెక్టర్ విషయంలో ఎంతో జాగ్రత్తగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక లేటెస్ట్ గా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఒక యువ దర్శకుడికి అవకాశం ఇచ్చే ఉద్దేశంతో ఉన్నట్లు తెలుస్తోంది. మెగాస్టార్ ఇప్పటికే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' అనే సోషియో ఫాంటసీ చిత్రంలో నటించారు. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అలాగే అనిల్ రావిపూడితో, శ్రీకాంత్ ఓదెలతో కూడా ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో కెవీఎన్ ప్రొడక్షన్స్ ప్రాజెక్ట్ తన సినిమాల షెడ్యూల్‌లో కీలకంగా మారనుంది. భారీ బడ్జెట్, అద్భుతమైన సాంకేతిక విలువలతో రూపొందనున్న ఈ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండే అవకాశం ఉంది. త్వరలోనే కథ, దర్శకుడు, ఇతర నటీనటుల వివరాలు ఒక అప్డేట్ ద్వారా వెల్లడించే అవకాశం ఉందట. ఈ సినిమా మెగాస్టార్ కెరీర్‌లో మరో బిగ్ ప్రాజెక్టు గా నిలుస్తుందని సమాచారం. అలాగే మెగాస్టార్ కోసం మరికొందరు దర్శకులు కూడా లైన్ లో ఉన్నారు. అందులో బాబీ ఒకరు. ఇదివరకే బాబీతో వాల్తేరు వీరయ్య సినిమా చేసిన మెగాస్టార్ మంచి సక్సెస్ అందుకున్నారు.

# బ్యాడ్ సెంటిమెంట్‌ను బ్రేక్ చేసేనా?



యూట్యూబ్ ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయిన వైష్ణవి చైతన్య 2018లో మొదటి సారి రవితేజ హీరోగా నటించిన టచ్ చేసి చూడు సినిమాలో చిన్న పాత్రలో నటించి వెండి తెరపై కనిపించింది. ఆ తర్వాత చాలా సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించింది. అయితే సోలో హీరోయిన్‌గా 2023లో అవకాశం దక్కించుకుంది. 'బేబీ' సినిమాతో హీరోయిన్‌గా వైష్ణవి చైతన్యకు మంచి గుర్తింపు దక్కింది. అందంతో పాటు నటనతోనూ మంచి మార్కులు దక్కించుకుంది. దాంతో బేబీ సినిమా తర్వాత ఇబ్బడి ముబ్బడిగా ఆఫర్లు వచ్చాయి. కానీ వైష్ణవి ఆచితూచి ఎంపిక చేసుకుంది. బేబీ తర్వాత దిల్ రాజు బ్యానర్‌లో 'లవ్ మీ' సినిమాలో నటించింది. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'లవ్ మీ' సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆడలేదు. పైగా ఆ సినిమాలోని వైష్ణవి చైతన్య పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత దక్కలేదు. దాంతో వైష్ణవి చైతన్యను ఇంకా 'బేబీ' హీరోయిన్‌గానే ప్రేక్షకులు, ఇండస్ట్రీ వర్గాల వారు గుర్తిస్తున్నారు. ఆమె గురించి మాట్లాడుకోవాలి అన్నా బేబీ సినిమా గురించి ప్రస్తావించి మాట్లాడుకునే పరిస్థితి. లవ్ మీ సినిమా తర్వాత సిద్దు జొన్నలగడ్డ హీరోగా రూపొందుతున్న 'జాక్' సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెల్సిందే. జాక్ విడుదలకు సిద్ధం అయింది. ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న 'జాక్' సినిమా ఫలితంపై వైష్ణవి చైతన్య చాలా నమ్మకంగా ఉంది. అందుకే కొత్త సినిమాలకు సైన్ చేయడానికి జాక్ సినిమా ఫలితం తర్వాత అంటూ వాయిదా వేస్తుందట. జాక్ ఫలితంతో టాలీవుడ్‌లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు వస్తాయని వైష్ణవి చైతన్య ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు అమ్మాయిలు అతి తక్కువ మంది టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌గా ఉన్నారు. కొందరు తెలుగు మూలాలు ఉన్న వారు, బయట పుట్టి పెరిగిన వారికి టాలీవుడ్‌లో స్టార్స్ సరసన నటించే అవకాశాలు దక్కాయి. కానీ తెలుగు అమ్మాయి అని పక్కాగా ముద్ర ఉన్న వారికి అవకాశాలు దక్కినట్లు ఈ మధ్య కాలంలో భూతద్దం పెట్టి వెతికినా లభించే పరిస్థితి లేదు. అయితే ఇతర తెలుగు అమ్మాయిల మాదిరిగా కాకుండా తనకు కచ్చితంగా ఇండస్ట్రీలో మంచి ఆఫర్లు వస్తాయని వైష్ణవి చైతన్య ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు అమ్మాయిలకు తెలుగు స్టార్ హీరోలతో తెలుగు సినిమాల్లో నటించే అవకాశాలు రావు అని ఉన్న సెంటిమెంట్‌ను ఈ తెలుగు అమ్మాయి బ్రేక్ చేస్తుందా అనేది చూడాలి.

# నేచురల్ స్టార్ తెలివైన ఆట!



నేచురల్ స్టార్ నాని టాలీవుడ్ లో నే రేర్ పీస్. వారసుల ఇంపాక్ట్ ని సైతం తట్టుకుని నిలబడిన స్టార్. కేవలం ట్యాలెంట్ తో మాత్రమే పైకొచ్చిన నటుడు. చిరంజీవి, రవితేజ తర్వాత నాని గురించే గొప్పగా మాట్లాడుకునేది. అసిస్టెంట్ డైరెక్టర్ గా మొదలైన ప్రయాణం స్టార్ వరకూ వచ్చాడంటే? అంతా తన కష్టం మీదనే. అందుకే నాని అంటే ప్రేక్షకులకు ప్రత్యేకమైన గౌరవం. తాజాగా ఈ ట్యాలెంటెడ్ నటుడు టాలీవుడ్ లో మరో తెలివైన గేమ్ ప్లాన్ చేసాడు. హిట్ ఫ్రాంచైజీ బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ వాల్ పోస్టర్ పైనే వాటిని నిర్మిస్తున్నాడు. త్వరలో థర్డ్ కేసుతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. ఇందులో తానే హీరోగా నటిస్తున్నాడు. అటుపై ఈ ఫ్రాంచైజీని మరింత మంది స్టార్ హీరోలతో కంటున్యూ చేసేలా ప్లాన్ చేసాడు. హిట్ ఫోర్త్ కేసులో హీరో కార్తీ అవుతాడని ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఇదే ఫ్రాంచైజీ నుంచి ఐదారు సినిమాలైనా వస్తాయని డైరెక్టర్ శైలేష్ కొలను ప్రామిస్ చేసాడు. కానీ నాని మాత్రం హిట్ ఫ్రాంచైజీ నుంచి అన్ స్టాపబుల్ గా క్రైమ్ థ్రిల్లర్ చిత్రాలు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాడట. దేశంలో జరిగిన వివిధ రకాల సంఘటనలు, హత్యలను ఆధారంగా చేసుకుని ట్యాలెంటెడ్ దర్శకులందర్నీ పరిచయం చేయాలనుకుంటున్నాడట. క్రైమ్ జోనర్ థ్రిల్లర్ కు ప్రేక్షకుల నుంచి వస్తోన్న రెస్పాన్స్ చూసే ఈ నిర్ణయం తీసుకున్నాడట. ప్రతిభావంతుల్ని వెతికి పట్టుకోవడంలో నాని దిట్ట. అందులో ఎలాంటి డౌట్ లేదు. తన అనుభవాన్ని సైతం రంగరించి బలమైన స్క్రిప్ట్ రాయించగలడు. సరిగ్గా ఇదే వ్యూహంతో 'ది ప్యారడైజ్' విషయంలోనూ ప్లాన్ చేస్తున్నాడుట. ప్యారడైజ్ రెండు భాగాలుగా ఉంటుందట. మొదటి భాగంలో నాని స్టార్ కాగా, రెండవ భాగంలో మరో కొత్త స్టార్ ని తెరపైకి తేవాలని చూస్తున్నాడట. ప్యారడైజ్ కి నాని నిర్మాత కాకపోయినా అనధికారికంగా భాగస్వామిగా మారుతున్నాడట. శ్రీకాంత్ ఓదెల రెండు భాగాలుగా కథ రాయడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com